ప్రజాశక్తి

బుధవారం 1 నవంబర్ 2023

8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

ఎండు గడ్డీ కరువే...

- ✦ వర్షాల్లేక ఎండిపోతున్న వరి పంట
- ✦ పశుగ్రాసానికి పనికిరాదంటున్న రైతులు
- ✦ భారీగా తగ్గనున్న దిగుబడులు

ప్రజాశక్తి-అనకాపల్లి ప్రతినిధి, బుచ్చెయ్యపేట విలేకరి

జిల్లాలో వర్షాల్లేక వరి పంటలు ఎండిపోతున్నాయి. జలాశయాలు, బోరు బావుల కింద సాగవుతున్న ఆయకట్టుకు కొంతవరకు పరవాలేకున్నా, మిగిలిన భాగంలో పంట దిగుబడులు పెట్టుబడులకు కూడా వచ్చేలాలేవని రైతులు ఆందోళన చెందుతున్నారు. కరువు తీవ్రత పెరుగుతోంది. కానీ ప్రభుత్వం కరువుగా ప్రకటించడంలేదు. ఈ ఏడాది పశుగ్రాసానికి కూడా సమస్య ఏర్పడనుంది. పెట్టిన పెట్టుబడులకు పంటరాక రైతుకు అప్పులు మిగిలిపోయే పరిస్థితులు కన్పిస్తున్నాయి. జిల్లాలో 1,36,460 ఎకరాల్లో వరి సాగు కావాల్సివుండగా, 1,10,765 ఎకరాల్లో (81 శాతం) నమోదైంది. సాగైన వరిలో సగానికి పైగా పంట ఎండిపోతోంది. ఎకరాకు రూ.20 వేల నుంచి రూ.25వేల వరకు రైతులు పెట్టుబడి పెట్టారు. వర్షాధార ప్రాంతాల్లో

మిగతా 2లో..

30వేలు ఖర్చయింది

ఎకరా పది సెంట్లులో వరి వేశాను. వర్షాల్లేకపోవడంతో బావి నుంచి నీటిని తోడి పంట వేశాను. చేతిలో డబ్బుల్లేక బంగారాన్ని బ్యాంకులో తాకట్టుపెట్టి రూ.30వేలు పెట్టుబడి పెట్టాను. పంట పొట్ట దశలో ఉంది. నీరులేక వరి పంట పూర్తిగా ఎండిపోయింది. పెట్టిన పెట్టుబడి చేతికి వచ్చేలాలేదు.

– మరిసా సత్యారావు, రాజాం, బుచ్చెయ్యపేట మండలం

గడ్డి కూడా కొనుక్కోవాలి

నల్ల మారమ్మ చెరువు కింద ఎకరం భూమిలో వరి పంటవేశాను. విత్తనాలు, దమ్ములు, వరి నాట్లు ఎరువులు, పురుగు మందులకు రూ.25వేలు ఖర్చయింది. చెరువులో నీరులేక, వర్షాల్లేక వరి దుబ్బులు ఎండిపోయాయి. వాతావరణం బాగుంటే ఎకరాకు 30 బస్తాల దిగుబడి వచ్చేది. వర్షాల్లేకపోవడంతో ఈ ఏడాది పశువులకు గడ్డి కూడా కొనుక్కోవాలి.

– మొల్లి రమణ, ఆర్.శివరాంపురం, బుచ్చెయ్యపేట మండలం

జగనన్న కాలనీ నిర్మాణాలు వేగవంతం

జిల్లా కలెక్టర్ మల్లికార్జున

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : జిల్లాలో జగనన్న కాలనీ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున సంబంధిత శాఖల అధికారులు, గుత్తేదారులను ఆదేశించారు. జిల్లాలోని జగనన్న కాలనీ లే-అవుట్ల ఇళ్ల నిర్మాణంపై వెబెక్స్ ద్వారా జిల్లాలోని ఎస్ఇలు, డిఇలు, జివిఎంసి, అన్ని మండలాల ఎంపిడిఒలు , గుత్తేదారులతో మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జియో టాగింగ్ విషయంలో పెండింగ్ ఉంటే ఈ వారాంతానికి పూర్తి చేయాలన్నారు. జగన్నాధపురం, పాపయ్యపాలెంలో లబ్ధిదారులను పిలిపించి ఐరిష్ పూర్తి చేయాలని చెప్పారు. పద్మనాభం మండలం తునివలస దగ్గర బోరు లేక పని జరగకపోవడంతో విఎంఆర్‌డిఎ, రెవెన్యూ అధికారులు కలిసి సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. ఇళ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుక, సిమెంటు త్వరితంగా సరఫరా అయ్యేలా చూడాలన్నారు. మ్యాన్ పవర్ సమస్య లేకుండా చూడాలని ఆదేశించారు. ఇళ్ల నిర్మాణ సమయంలో కరెంటు కొరత లేకుండా చూడాలని ఇపిడిసిఎల్ అధికారులను ఆదేశించారు. పూర్తి అయిన ఇళ్లకు మంచినీటి సౌకర్యం కల్పించాలన్నారు. పని ప్రారంభించిన ప్రతి ఇంటికీ బ్యాంకు ఖాతాలను ఓపెన్ చేయాలన్నారు.

టిడిఆర్ దస్త్రాల పరిశీలనకు అనుమతివ్వాలి

జివిఎంసి కమిషనర్‌కు సిపిఎం ఫ్లోర్ లీడర్ గంగారావు వినతి

ప్రజాశక్తి-విశాఖపట్నం : టిడిఆర్ (ట్రాన్స్‌ఫరబుల్ డెవలప్‌మెంట్ రైట్స్) ఇవ్వడంలో భారీగా అక్రమాలు జరిగినట్లు తీవ్ర ఆరోపణలు వస్తున్నాయని, వీటిని పరిశీలించేందుకు తనకు అనుమతి ఇవ్వాలని కోరుతూ జివిఎంసి కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మకు సిపిఎం ఫ్లోర్ లీడర్ డాక్టర్ బి.గంగారావు వినతిపత్రం అందించారు. నిబంధనలన్నీ ఉల్లఘించి రూ.వేలకోట్లు జివిఎంసి ఆదాయానికి నష్టం చేసేలా కొంతమంది వ్యక్తులకు టిడిఆర్‌లు ఇచ్చారని, తాజాగా

మిగతా 2లో..

గ్రంథాలయ స్థలంలో భవనం నిర్మించాలి

▶ వార్త 8లో..

బాబుకు బెయిల్‌పై టిడిపి సంబరాలు

▶ వార్త 3లో..

8న విద్యా సంస్థల బంద్‌ను విజయవంతం చేయాలి

▶ వార్త 5లో..

వెలుగు అక్రమాలపై విచారణ

▶ వార్త 6లో..

రేపు సిఎం జగన్మోహన్‌రెడ్డి రాక

ఐసిఐడి 25వ కాంగ్రెస్ సమాశానికి హాజరు

ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్, సిపి తదితరులు

ప్రజాశక్తి- ఎంవిపి కాలనీ : విశాఖపట్నంలో జరగనున్న ఇంటర్నేషనల్ కమిషన్ అండ్ ఇరిగేషన్ డ్రైనేజ్ (ఐసిఐడి) 25వ కాంగ్రెస్ సమావేశాల ప్రారంభోత్సవానికి ఈ నెల 2వ తేదీన ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి విశాఖపట్నం రానున్నారని ముఖ్యమంత్రి అదనపు వ్యక్తిగత కార్యదర్శి కె.నాగేశ్వర్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి ఉదయం 8:05 గంటలకు గన్నవరం ఎయిర్‌పోర్టు నుంచి బయలుదేరి 8:50 గంటలకు విశాఖ ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. విశాఖ ఎయిర్‌పోర్టు నుంచి ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా మధురవాడలోని ఐటి హిల్ నెంబర్ 3కి చేరుకుంటారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో 9:30 గంటలకు రుషికొండ వద్ద ఉన్న రాడిసన్ బ్లూ రిసార్ట్‌కు చేరుకుంటారు. అనంతరం 9:30 నుండి 11:00 వరకు ఇంటర్నేషనల్ కమిషన్ అండ్ ఇరిగేషన్ డ్రైనేజ్ (ఐసిఐడి) 25వ కాంగ్రెస్ సమావేశాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ కార్యక్రమం అనంతరం 11:45 గంటలకు ప్రత్యేక విమానంలో విశాఖపట్నం నుంచి బయలుదేరి 12:30 గంటలకు విజయవాడ చేరుకుంటారు.

ఏర్పాట్లు పరిశీలన

జిల్లాలో ఈ నెల 2వ తేదీన

మిగతా 2లో..

'ఉక్కు' పోరాటంలో భాగస్వామ్యం

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : విశాఖ ఉక్కు కర్మాగారం పరిరక్షణ పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని మంగళవారం అల్లూరి సీతారామరాజు భవనంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశం పిలుపునిచ్చింది. వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వామపక్ష విద్యార్థి, యువజన సంఘాలు ఈ నెల 8వ తేదీన కేజీ టు పీజీ బంద్‌కు పిలుపునిచ్చాయి. ఈ నేపథ్యంలో ఎస్ఎఫ్ఐ విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్‌జె.నాయుడు అధ్యక్షతన అఖిలపక్ష కార్మిక, ప్రజా, విద్యార్థి, యువజన సంఘాల జెఎసి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ కో-కన్వీనర్ జె.అయోధ్యరామ్, సిఐటియు నాయకులు ఆర్‌కెఎస్‌వి.కుమార్, ఐఎన్‌టియుసి నాయకులు భోగవిల్లి నాగభూషణం, అరుణోదయ నాయకులు కె.నిర్మల, ఐద్వా నాయకులు జి.ప్రియాంక, ఎపి పిఎన్ఎం నాయకులు చిరంజీవి పాల్గొని మాట్లాడారు. విద్యార్థి యువజన సంఘాలు తలపెట్టిన ఈ రాష్ట్ర స్థాయి విద్యాసంస్థల బంద్‌కు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. 32 మంది ప్రాణ బలిదానం, 22 వేల ఎకరాల విస్తీర్ణంలో కేవలం రూ.4,800 కోట్ల పెట్టుబడితో ప్రారంభమైన విశాఖ స్టీల్‌ప్లాంట్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు దాదాపు రూ.54 వేల కోట్లు వివిధ పన్నుల రూపంలో తిరిగి చెల్లించిందని తెలిపారు. 32 లక్షల టన్నుల నుంచి 74 లక్షల టన్నులకు సామర్థ్యాన్ని పెంచుకొని, నేడు మూడు లక్షల కోట్లు విలువ చేసే ఆస్తులతో, లక్షల మందికి ఉపాధి కల్పిస్తూ, విశాఖపట్నం అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోందన్నారు. స్టీల్ ప్లాంట్‌ను కారు చౌకగా అదాని, అంబానీలకు కట్టబెట్టడానికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేస్తున్న కుట్రలను ఈ బంద్ ద్వారా విద్యార్థి, యువజనల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని, ఈ క్రమంలో తమ సంఘాల నుంచి అన్ని రకాలుగా సహకారం ఉంటుందని వారు భరోసాఇచ్చారు. బంద్ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 3న బైక్ యాత్ర నిర్వహిస్తామని, ఈ కాలంలో ప్రతి విద్యాసంస్థను కలిసి బంద్ నోటీసులు ఇస్తూ, విద్యార్థులకు బంద్ ప్రాధాన్యతను తెలియజేస్తూ ప్రచార కార్యక్రమం ఉంటుందని ఎల్‌జె.నాయుడు తెలిపారు. దీనికి కార్మిక ప్రజా సంఘాలు మద్దతు ప్రకటించినందుకు

మిగతా 2లో..

రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న అయోధ్యరామ్

మొదటి పేజీ తరువాయి..

ఎండు గడ్డీ కరువే...

ఈ పెట్టుబడి ఖర్చులకు పంట దిగుబడి వచ్చేలాలేదు. వ్యవసాయశాఖాధికారులు మాత్రం జిల్లాలోని 103 గ్రామాల్లో 710 ఎకరాల్లో పంట ఎండిపోయినట్లు గుర్తించారు. పొట్ట దశలో వరి పంట ఉంది. వర్షాలు ఎక్కువ పంటకు అవసరమైన ఈ కాలంలో నీరు లేకపోవడంతో పంటలన్నీ ఎండుగడ్డిలా మాడిపోతున్నాయి. ప్రస్తుతానికి పంట దిగుబడి 15 శాతం వరకు తగ్గుతుందని అంచనా వేస్తున్నారు. వర్షాభావ పరిస్థితులు ఇలానే కొనసాగితే పంట దిగుబడులు ఇంకా తగ్గిపోతాయని భావిస్తున్నారు. పంట నష్టం ఎక్కువగా నక్కపల్లి, పాయకరావుపేట, రాంబిల్లి, అచ్యుతాపురం, ఎస్.రాయవరం, రావికమతం, బుచ్చెయ్యపేట మండలాల్లో ఉందని అధికారులు చెబుతున్నా, వాస్తవానికి అన్ని మండలాల్లోనూ కరువు పరిస్థితులు కన్పిస్తున్నాయి.

అక్టోబర్ 31 నాటికి వర్షాభావ మండలాలు 18కు పెరిగాయి. జిల్లాలోని 24 మండలాల్లో చీడికాడ మండలంలో అదనపు వర్షం కురవగా, ఐదు మండలాల్లో సాధారణ వర్షపాతం నమోదైంది. మిగిలిన 18 మండలాల్లో వర్షపాతం లోటు ఉంది. ప్రతినెలా వర్షపాతం లోటు మండలాలు పెరగడం ఆందోళన కల్గిస్తోంది. జూన్ నుంచి అక్టోబర్ 31 నాటికి 895.9 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదుకావాల్సివుండగా, 634.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. సాధారణ వర్షపాతంలో 29.2 మిల్లీమీటర్ల లోటువుంది. వర్షపాతం లోటు మండలాల్లో కె.కోటపాడు, సబ్బవరం, పరవాడ, అనకాపల్లి, కోటవురట్ల, మాకవరపాలెం, కశింకోట, మునగపాక, అచ్యుతాపురం, యలమంచిలి, నక్కపల్లి, పాయకరావుపేట, ఎస్.రాయవరం, రాంబిల్లి, రోలుగుంట, రావికమతం, మాడుగుల, నాతవరం ఉన్నాయి.

టిడిఆర్ దస్త్రాల పరిశీలనకు అనుమతివ్వాలి

మధురవాడలో రోడ్డు విస్తరణలో భూమిపోయిందని దరఖాస్తు చేసుకున్న జోగి జగన్నాధవర్మకు రూ.206 కోట్లు విలువ గల టిడిఆర్‌లు ఇచ్చారని తెలిసిందని పేర్కొన్నారు. గతంలో సిబిఎస్ఎన్‌సి సంస్థకు రూ.63 కోట్లు విలువ గల టిడిఆర్‌లు ఇచ్చారని, పెదజాలారీపేట, బీలాల్ కాలనీలకు సంబంధించి కొంతమంది వేలకోట్ల విలువచేసే టిడిఆర్‌లు ఇవ్వాలని జివిఎంసికి దరఖాస్తులు పెట్టుకున్నారని వివరించారు. ఈ నేపథ్యంలో 2020 నుంచి నేటి వరకు జివిఎంసి ఇచ్చిన టిడిఆర్‌లు, పెండింగ్‌లో ఉన్న టిడిఆర్‌లు, టిడిఆర్‌ల కోసం దరఖాస్తులు పెట్టుకున్న వివరాలను పరిశీలన చేయాలని భావిస్తున్నానని, వీటి పరిశీలన కోసం సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

'ఉక్కు' పోరాటంలో భాగస్వామ్యం

కృతజ్ఞతలు తెలిపారు. విద్యాసంస్థలు, విద్యార్థులు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాటంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ నాయకులు జాన్సన్ బాబు, సుబ్బారావు (ఎఐవైఎఫ్), విశ్వనాధ్ (పిడిఎస్‌యు), అభిజీ (పిడిఎస్‌యు), యు.నాగరాజు (ఎఐఎస్ఎఫ్), యుఎస్ఎన్.రాజు (డివైఎఫ్ఐ), కె.సంతోష్, శ్రావణ్, అనీల్, కోటి తదితరులు పాల్గొన్నారు.

రేపు సిఎం జగన్మోహన్‌రెడ్డి రాక

ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి పర్యటనను విజయవంతంచేయాలని, అందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున జిల్లా అధికారులను ఆదేశించారు. ర్యాడిసన్ బ్లూ హోటల్‌లో నిర్వహించనున్న 25వ కాంగ్రెస్, 74వ కార్యనిర్వాహక సమావేశ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యమంత్రి హాజరుకానున్న నేపథ్యంలో మంగళవారం జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ ఎ.రవిశంకర్, జివిఎంసి కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మలతో కలిసి ర్యాడిసన్ బ్లూ హోటల్‌ను సందర్శించి, సమావేశ ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జలవనరుల శాఖ కార్యనిర్వాహక ఇంజినీర్ ఉమేష్ కుమార్, భీమిలి రెవిన్యూ డివిజనల్ అధికారి భాస్కర్‌రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పి.జగదీశ్వరరావు పాల్గొన్నారు.

జివిఎంసి క్రికెట్ జట్టు ఘన విజయం

ప్రజాశక్తి-విశాఖపట్నం : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ క్రికెట్ జట్టు ఘన విజయం సాధించిందని జివిఎంసి అదనపు కమిషనర్ డాక్టర్ వై.శ్రీనివాసరావు మంగళవారం తెలిపారు. విడిసిఎ-బి మైదానంలో జరిగిన మహా విశాఖ నగరపాలక సంస్థ, జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ జట్ల మధ్య విడిసి ఇన్విట్యూషన్ పూల్ సి మ్యాచ్లో జివిఎంసి జట్టు 8 వికెట్లు తేడాతో విజయం సాధించిందని తెలిపారు.

'టిడిపి, జనసేనకు అధికారం తథ్యం'

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : టిడిపి, జనసేన ఐక్య కూటమి రానున్న ఎన్నికల్లో అధికారంలోకి రావడం తథ్యమని టిడిపి ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు అన్నారు. టిడిపి కార్యాలయంలో ఉమ్మడి విశాఖ జిల్లా టిడిపి, జనసేన సమన్వయ కమిటీ నాయకుల సమావేశం మంగళవారం నిర్వహించారు. సమావేశం అనంతరం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసి 53 రోజులపాటు జైల్లో పెట్టారని, ఆయనకు మధ్యంతర బెయిల్ రావడంతో తెలుగు ప్రజలు హర్షాతి రేకాలు వ్యక్తం చేస్తున్నారన్నారు. స్కిల్‌లో స్కాం లేకుండా అక్రమంగా చంద్రబాబుపై కేసు పెట్టారన్నారు. ఫైబర్ గ్రిడ్ విషయంలో కూడా అక్రమ కేసు పెట్టారన్నారు. కల్తీ, నాసిరకం మద్యం అమ్మి 30 వేల మంది చావుకు జగన్మోహన్‌రెడ్డి కారకుడయ్యారని ఆరోపించారు. ఇసుక, భూదోపిడికి పాల్పడుతున్నారని, అక్రమాలను కప్పిపుచ్చుకునేందుకు ప్రతిపక్ష నాయకులపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆరోపించారు.

మాజీ మంత్రి పడాల అరుణ మాట్లాడుతూ, రాష్ట్రంలో జగనాసుర పాలన సాగుతుందన్నారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ, దేశ రాజకీయాలను ప్రభావితం చేసే వ్యక్తి చంద్రబాబు అన్నారు. ఆయనను అత్యంత అన్యాయంగా అరెస్ట్ చేశారన్నారు. మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ జగన్ తన బంధువులతో కల్తీ మద్యం తయారుచేయిస్తూ సంవత్సరానికి రూ.15 వేల కోట్లు వెనకేసుకుంటున్నారని విమర్శించారు. జనసేన పిఎసి సభ్యుడు కోన తాతారావు మాట్లాడుతూ, జగన్ రాక్షస పాలనకు కౌంట్ డౌన్ ప్రారంభమైందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణబాబు, గణబాబు, ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, మాజీ ఎమ్మెల్సీ వప్పల చలపతిరావు, మాజీ ఎమ్మెల్యేలు మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జి, పంచకర్ల రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్లకు ఉచిత వైద్య శిబిరం

వైద్య శిబిరంలో పాల్గొన్న వైద్యులు, అసోసియేషన్ సభ్యులు

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : పెదవాల్తేరులోని విశాఖపట్నం డిస్ట్రిక్ట్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యాన సీతమ్మధారలోని అమృత ఇఎన్‌టి క్లినిక్‌కు చెందిన డాక్టర్ అమృత ప్రీతి సౌజన్యంతో నగరంలోని సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులకు, పలువురు వృద్ధులకు ఉచితంగా ఇఎన్‌టి వైద్య శిబిరాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అమృత ప్రీతి మాట్లాడుతూ శరీరంలో అతి సున్నితమైన అవయవం చెవి అని, దానికి సంబంధించి ఏదన్నా సమస్య వస్తే చాలా మంది సాధారణ మందులను వినియోగిస్తూ తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని, తద్వారా వినికిడి కోల్పోయే ప్రమాదం ఉందని తెలిపారు. చెవిలో సమస్యలు తలెత్తితే డాక్టర్‌ను సంప్రదించి మందులు వాడాలని సూచించారు. గత 13 ఏళ్లుగా తిరుపతిలో వైద్య సేవలు అందించిన తాను విశాఖ వచ్చి ఏడాది అయిందని తెలిపారు. ఈ ఏడాది కాలంలో ఐదు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరం ద్వారా కన్సల్టేషన్, మందులు, ఎండోస్కోపీ, హియరింగ్ టెస్ట్‌లను ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో ఆడియోలజిస్ట్ డాక్టర్ లక్ష్మి తనకు సహకరిస్తున్నారని చెప్పారు. ఈ శిబిరంలో సుమారు 80 మందికి వైద్య సేవలు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం డిస్ట్రిక్ట్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు డి.వెంకట్రావు, ప్రధాన కార్యదర్శి కె.మంగపతి, టిఎస్.ప్రసాద్, ఐ.ఉషారాణి, ఎం.మాధవిలత, సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

ఐడిఎఫ్‌సి నికర లాభం రూ.751.3 కోట్లు

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : ప్రైవేటు బ్యాంకింగ్ రంగంలో నిలకడగా రాణిస్తున్న ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ శనివారం క్యూ 2 ఫలితాలను విడుదల చేసింది. ఈ త్రైమాసికంలో ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ రూ.751.3 కోట్ల నికర లాభాలను ఆర్జించిందని సంస్థ విశాఖ ప్రతినిధులు ఒక ప్రకటన లో తెలిపారు. గత ఆర్థిక సంవత్సరం క్యూ 2లో ఈ బ్యాంక్ రూ.556 కోట్ల నికర లాభాలను సంపాదించిందని, గత క్యూ2తో పోలిస్తే బ్యాంక్ నికర లాభాల్లో 35 శాతం వృద్ధి నమోదైందని వివరించారు. ఈ త్రైమాసికంలో బ్యాంక్ నికర వడ్డీ ఆదాయం రూ.3,950.2 కోట్లకు చేరుకుందని పేర్కొన్నారు. గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో ఈ బ్యాంక్ రూ.3,002.2 కోట్ల నికర వడ్డీ ఆదాయం పొందిందని తెలిపారు.

విశాఖ మీదుగా 4 రైళ్లు రద్దు

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ: విజయనగరం జిల్లా కంటకాపల్లి వద్ద జరిగిన రైళ్ల ప్రమాదం కారణంగా 11019 ముంబై -భువనేశ్వర్ కోణార్క్ ఎక్స్‌ప్రెస్, 12841 షాలిమార్- ఎంజిఆర్ చెన్నై సెంట్రల్ కోరమండల్ ఎక్స్‌ప్రెస్, 22807 సంత్రాగాచి- ఎంజిఆర్ చెన్నై సెంట్రల్ ఎసి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌లను ఈ నెల 31న, 11020 భువనేశ్వర్-ముంబై కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌ను నవంబర్ 2న రద్దు చేశారు.

విశాఖ రైల్వే జోన్ ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : విభజన హామీల మేరకు విశాఖ కేంద్రంగా రైల్వే జోన్‌ను వెంటనే ఏర్పాటు చేయాలని బిఆర్ఎస్ నాయకుడు జెటి.రామారావు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అన్ని తరగతుల ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్న రైల్వేలను ప్రైవేటీకరణ చేయాలని నరేంద్ర మోడీ ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆరోపించారు. మోడీ అధికారం నుంచి దిగిపోయేలోగా రైల్వేను అదానికి అప్పగించేందుకు సిద్ధంచేశారని ఆరోపించారు. రైల్వే బడ్జెట్‌ను ఎత్తివేసారని, ట్రాక్ మెంటెనెన్స్ తగ్గించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తలారి సురేష్, బత్తుల నీలకంఠం, ఆర్.తాతారావు, కె.దానయ్య, కె.అప్పారావు, ఎస్.జగదీష్ పాల్గొన్నారు.

రైలు ప్రమాద బాధితులను పరామర్శించిన లక్ష్మీనారాయణ

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : రైలు ప్రమాద ఘటనలో తీవ్రంగా గాయపడి కెజిహెచ్‌లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను సిబిఐ మాజీ జెడి వివి.లక్ష్మీనారాయణ మంగళవారం పరామర్శించారు. వైద్య సేవల గురించి వైద్యులనడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి అత్యవసర సహాయం కావాలంటే జెడి ఫౌండేషన్ నుంచి అందిస్తామని తెలిపారు.

941వ రోజుకు దీక్షలు

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : స్టీల్‌ప్లాంట్ ఇతర ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద కార్మిక సంఘాల జెఎసి ఆధ్వర్యాన చేపట్టిన దీక్షలు మంగళవారం నాటికి 941వ రోజుకు చేరాయి. దీక్షల్లో ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు వై.కొండయ్య, జిల్లా కార్యదర్శి పిన్నింటి లక్ష్మి, పి.దుర్గ, ఎ.రాము, బి.భూషణ్, కె.శ్రీనివాసరావు, దయ తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ అనకాపల్లి ప్రధాన సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
EP 52/2019 IN OS 78/2012

మద్దు వెంకట సత్యనారాయణ ...DHR
దాకారపు యల్లయ్య (died)
వగైరాలు ... JDRS

వేలం ప్రకటన

ఇందు మూలంగా యావన్మందికి తెలియజేయునది. ఏమనగా పై నెంబరు అమలులో DHRకు రావల్సిన అమలు బాకీని తల్లించక పోవుచేత JDRS యొక్క ఈ దిగువ షెడ్యూల్ ఆస్తిని పై కోర్టువారు తే.16-11-2023 దీని వేలం వేయుదురు. కావున తే.16-11-2023వ తేదిన ఉదయం 10:30 ని॥లకు పై కోర్టులో హాజరై, కోర్టువారి సరతులకు లోబడి వేలం పాటలో పాల్గొని పాడుకోనవలెను.

షెడ్యూల్ ఆస్తి

Anakapall District, Sabbavaram sub registry, subbavaram, vedurla Narva, bearing Door No 2-95, and bounded by:-
EAST : ProPerty of choppa Tatarao
WEST : GEDDA.
SOUTH : ROAD..
NORTH : GEDDA.
Total extent of 100 Sq Yards.
D.HR Value : Rs 5,00,000/-
AMIN Value : R3.9,00,000/-
Market Value : RS, 16,81,360/-
JDRS Value : Not mentioned.
K. కుసుమ, అడ్వకేట్
అనకాపల్లి, సెల్ : 9989623966.

IN THE HON'BLE COURT OF THE VI ADDL. SENIOR CIVIL JUDGE
AT : VISAKHAPATNAM
E.P.17/2018 in O.S.1648/2013

Between :
Padala Srilakshmi, Rep. her GPA Holder Padala Peda Ramireddy ...D.Hr
And
Ari Satyanarayana and 6 others...J.Drs

NOTICE

To,
Respondent/JDR No.8:
Vasarla Revathi,
D/o. Late Vasarla Raju,
Hindu, aged about 30 years,
R/at. D.No.3-99/1,
Brahmamgari matam,
Chimalapadi Road, Vepagunta,
Visakhapatnam.

Whereas D.Hr filed above EP under on 21 Rule 35, Read with Section 50 of C.P.C. to comply terms of the Decree passed by the Hon'ble Court in O.S.1648/2013 on 08-03-2016 in favour of the D.Hr, to handover the vacant possession of the schedule property. It is ordered that you should attend before Court on 07-11-2023 for your appearance, on that day at 10:30 A.M, you should be appear before the aforesaid Hon'ble Court either in person or through an Advocate without fail, else the matter will be heard and determined in your absence, ex-parte as per law.

(By Order of the Hon'ble Court)
S.S. CHALAM, Advocate
104 Area, Marripalem,
Visakhapatnam.

IN THE HON'BLE COURT OF THE III ADDL. JUNIOR CIVIL JUDGE
AT : VISAKHAPATNAM
O.S.1477/2022

Between
State Bank of India, SME Centre Visakhapatnam, Rep. by its Manager ...Plaintiff
And
M/s. Madhuri Lights,
Rep. by its Prop: Meena Kunwar
& Another ...Defendants

SUMMONS

To,
D-1: M/s. Madhuri Lights,
Rep. by its Prop: Meena Kunwar,
D.No.32-26-53/3, Allipuram Road,
Near Geet & Sangeet Theatre,Visakhapatnam-530004.
D-2: Meena Kunwar,
W/o. Manohar Singh Rajput,
Hindu, aged 37 years, Prop. of M/s. Madhuri Lights, D.No.27-6-8, 1st Floor, Spring Road,
Visakhapatnam-02.

Please take notice that the above named plaintiff has instituted the above suit against you for recovery of suit amount and with subsequent interest and costs, other reliefs and the suit stands posted to 30-11-2023 for your appearance. You are hereby summoned to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on 30-11-2023 at 10:30 A.M in the above Court to answer all material questions, failing which the suit will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)
K. VEDAVATHI, Advocate
Balaji Nagar, Siripuram,
Visakhapatnam.

In The Court Of The 2nd Additional Senior Civil Judge :: Kakinada
I.A.No. 143/2023
in O.S.No. 37/2023

Between:
Posni Satya Sai Krishna ...Petitioner /Plaintiff
AND
Neelam Srikanth ...Respondent /Defendant

TO: Respondent /Defendant:
Sri Neelam Srikanth, S/o. Venkata Rao, D.No. 7-1-40/3, Ushodaya Apartment, Kirlampudi Lay Out, China Waltair, Visakhapatnam, (Sri Neelam Srikanth, C/o. Jawadi Venkata Lakshmana, P.No.64, Sector 1, MIG, Near Netaji Park, MVP Colony, Visakhapatnam)

Please take Notice / Summons that the above Petition / Suit filed by the Petitioner /Plaintiff against you satands posted to 16-11-2023 for your appearance in person or through your counsel at 10:30 A.M. on 16-11-2023 before the above Hon'ble Court. failing which the matter shall be decided by the Hon'ble Court in your absence as per law.

//By Order Of The Court//
V.N.V.V.RIRAMA MURTHY
Advocate, Kakinada.
Cell: 98488 20708

అవినీతి నిరోధంపై అవగాహనా ర్యాలీ

ప్రజాశక్తి -ఆనందపురం: విజిలెన్స్ వారోత్సవాలను పురస్కరించుకొని మంగళవారం ఆనందపురం మండలం నేలతేరు కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థులతో అవినీతి నిరోధకశాఖ అదనపు సూపరింటెండెంట్ శ్రావణి పర్యవేక్షణలో డిఎస్‌పి రమ్య ఆధ్వర్యంలో వేములవలస వీధుల్లో అవినీతి నిరోధక అవగాహన ర్యాలీ నిర్వహించారు. విద్యార్థి దశనుంటే అవినీతి నిరోధకపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఎవరైనా అవినీతికి పాల్పడితే వెంటనే పోలీస్ శాఖకు, 14400 నెంబరుకు సమాచారం అందించాలన్నారు. జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ చంద్రకళ సిబ్బంది, స్థానిక పోలీసు అధికారులు సిబ్బంది, పాల్గొన్నారు.

రైతు సమస్యలపై పరిశోధన అభినందనీయం

ప్రజాశక్తి- సీతమ్మధార :క్షేత్రస్థాయిలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై పరిశోధన చేయడం అభినందనీయమని మిషన్ కర్షక దేవోభవ ప్రాజెక్ట్ జాతీయచైర్మన్ ఆడారి కిషోర్‌కుమార్ అన్నారు. మంగళవారం .రైతాంగం సమస్యలపై ఇంటర్న్‌షిప్ చేసిన 26 మంది డిగ్రీ విద్యార్థులను పౌరగ్రంథాలయంలో సహయత వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో అభినందించి, ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రైతులను సామాజికంగా, ఆర్థికంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని కోరారు. కర్షక దేవో భవ మిషన్ ద్వారా గ్రామస్థాయిలో రైతుల అభ్యున్నతికి ప్రజల్లోనూ, విద్యార్థుల్లోనూ తాము అవగాహన కల్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సహయతా సంస్థ ప్రతినిధి అషిత, శ్రీధర్ మల్లిక్ పాల్గొన్నారు.

ఉక్కు యోగా సాధకులకు అవార్డులు

ప్రజాశక్తి-ఉక్కునగరం: ఆంధ్ర యూనివర్సిటీ యోగా విలేజ్ వేదికగా నిర్వహించిన ఉత్తరకోస్తా జిల్లాల యోగా పోటీల్లో ఉక్కునగరం కనకారావు గురువు వద్ద శిక్షణ పొందిన 15 మంది పాల్గొనగా 8 మంది విజేతలుగా నిలిచారు.. పిల్లలు, మహిళలు, పురుషులకు విభాగాల వారీగావేర్వేరుగా పోటీలు నిర్వహించగా, ఇద్దరికేసి ప్రథమ ద్వితీయ బహుమతులను గెలుచుకున్నారు.

ప్రభుత్వ భూమిలో ఆక్రమణల తొలగింపు

ఆక్రమణలను తొలగించి, హెచ్చరిక బోర్డుపెట్టిన అధికారులు

ప్రజాశక్తి -మధురవాడ : ప్రభుత్వ భూమినిలో నిర్మించిన రేకుల షెడ్‌లను రెవిన్యూ అధికారులు మంగళవారం తొలగించారు. రెవిన్యూ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, మధురవాడలో సర్వే నెంబర్ 289లోని ప్రభుత్వ స్థలంలో రాత్రికిరాత్రే కొందరు వ్యక్తులు అక్రమ నిర్మాణం చేపడుతున్నట్లు రెవిన్యూ అధికారులకు సమాచారం వచ్చింది. దీనిపై స్పందించిన తహశీల్దార్ సనపల రమణయ్య ఆదేశాల మేరకు ఆర్ఐ ప్రవీణ్, ఇతర రెవెన్యూ సిబ్బంది పిఎం.పాలెం పోలీసుల సహకారంతో అక్రమ నిర్మాణాన్ని పరిశీలించి, ప్రభుత్వస్థలమని ప్రాథమికంగా నిర్ధారించుకున్నాక మంగళవారం జెసిబితో కూల్చేశారు. ఈ సందర్భంగా ఆక్రమణ దారులకు, అధికారులకు మధ్య వాగ్వదం జరిగింది. అనంతరం రెవిన్యూ అధికారులు అక్కడ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. కబ్జాలకు పాల్పడుతున్న వారిపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఆర్ఐ తెలిపారు.

అదాని గంగవరం పోర్టుకు
అధునాతన కార్గో హ్యాండ్లింగ్ పరికరాలు

ప్రజాశక్తి -గాజువాక: అదాని గంగవరం పోర్ట్ అధునాతన నూతన కార్గో హ్యాండ్లింగ్ పరికరాలను సమకూర్చుకుందని పోర్టు ప్రతినిధి మంగళవారం తెలిపారు. దేశంలోనే అత్యంత లోతైన, అత్యాధునిక ఓడరేవు ఆదానీ గంగవరం పోర్టులో కార్గో హ్యాండ్లింగ్ విభాగాన్ని మరింత పటిష్టం చేసేందుకు పోర్టు ప్రాంగణంలో అవసరమైన పరికరాలను, మౌలిక సదుపాయాలను పెంచుతున్నట్లు తెలిపారు. పోర్టు కార్గో హ్యాడ్లింగ్ సామర్థ్యం, ఉత్పాదకతను పెంచడానికి వ్యూహాత్మక పెట్టుబడి ప్రణాళికలో భాగంగా ఈ చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.కొత్తగా సమకూర్చుకున్న కార్గో హ్యాండ్లింగ్ పరికరాలలో ఒక్కొక్కటి 46 సిబిఎం సామర్థ్యం గలరెండు కొత్త గ్రాబ్స్, ఒక్కొక్కటి 60 ఎంటి సామర్థ్యం గల రెండు కొత్త కార్గో హాప్పర్స్‌ను సమకూర్చుకున్నట్లు వెల్లడించారు.

ప్రస్తుతఆర్థిక సంవత్సరంలో రూ.45 కోట్ల పెట్టుబడితో కొత్త రైల్వే లోకోమోటివ్‌లు, కొత్త వేర్‌హౌసింగ్, రోడ్, రైల్వే మౌలిక సదుపాయాలను ఇప్పటికే సమకూర్చుకున్న గంగవరం ఆదానీ పోర్టు, ఇంటర్-కార్టింగ్ లేకుండా మొత్తం రైల్వే రేక్‌ను నేరుగా నిర్వహణ, నిల్వ చేయడానికి వీలుగా గిడ్డంగి సమకూర్చుకున్నట్లు తెలిపారు. వేగవంతమైన టర్న్ అరౌండ్ టైమ్ డెలివరీ, తరలింపు వ్యవస్థతో వినియోగదారులకు అత్యుత్తమశ్రేణి సేవలను అందించడానికి అదానీ గంగవరం పోర్ట్ కట్టుబడి ఉందన్నారు.

నేవీలో మహిళలకు మంచి అవకాశాలు

కస్తూర్బా విద్యార్థినులతో నేవీ అధికారి సజీవకుమార్

ప్రజాశక్తి -భీమునిపట్నం : ఏ రంగంలోనైనా అవకాశాలు అందిపుచ్చుకోవడంలో మహిళలే ముందంజలో ఉన్నారని నౌకాదళ అధికారి సజీవకుమార్ అన్నారు. మంగళవారం సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావుతో కలిసి స్థానిక కెజిబివిని సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, నావికాదళంలో మహిళలకు మంచి అవకాశాలు ఉన్నట్లు వివరించారు. మహిళా సాధికారత కోసం ప్రభుత్వాలు బడ్జెట్‌లో మంచి కేటాయింపులు చేస్తున్నారని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాష్ట్రస్థాయి అండర్ -14 టెన్నిస్‌బాల్ క్రికెట్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినులను అభినందించారు. జిసిడిఒ ఖలీషా బేగం, కస్తూర్బా ప్రిన్సిపల్ గంగాకుమారి పాల్గొన్నారు.

'సాయిగణపతి'లో 60 మందికి ఉద్యోగాలు

ప్రజాశక్తి -ఆనందపురం: మండలంలోని గిడిజాల సాయిగణపతి ఇంజనీరింగ్ కాలేజీలో మంగళవారం నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూలలో 60 మంది ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జివి. ప్రదీప్ వర్మ, టిపిఒ మల్లికార్జునరావు తెలిపారు.చెన్నైకు చెందిన ఎంఎన్‌సి కంపెనీ కెవైబి. మోటార్సులో మెకానికల్, ఎలక్ట్రికల్, ఇసిఇ విద్యార్థులకు ఉద్యోగాలు దక్కాయి. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను కళాశాల కరెస్పాండెంట్ ఎస్. వేణుగోపాల్. విభాగాధిపతులు, అధ్యాపకులు అభినందించారు.

బాబుకు బెయిల్‌పై టిడిపి సంబరాలు

స్కిల్ డెవలప్‌మెంట్ స్కాం కేసులో అరెస్టయిన టిడిపి అధినేత చంద్రబాబుకు హైకోర్టు ఇచ్చిన మధ్యంతర బెయిల్‌తో రాజమండ్రి సెంట్రల్ జైలు నుంచి విడుదల కావడంపై తెలుగుదేశం పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నాయి. చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం, బాణసంచా పేలుళ్లు, మిఠాయిల పంపకం చేశారు. అనేక చోట్ల టిడిపి సంబరాల్లో జనసేన నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

(ప్రజాశక్తి- విలేకర్ల యంత్రాంగం)

పద్మనాభం : చంద్రబాబుకు మధ్యంతర బెయిల్‌పై తెలుగుదేశం శ్రేణులు సంబరాలు చేసుకున్నాయి. పద్మనాభం జంక్షన్‌లో ఎన్‌టిఆర్ విగ్రహం వద్దబాణసంచా కాల్చారు. టిడిపి మండల అధ్యక్షుడు రమణ, కె.దామోదరరావు, ఎం నందీశ్వరరావు, కెవి సత్యనారాయణ, ఆర్ సన్యాసిరావు, అప్పలనాయుడు పాల్గొన్నారు.

గోపాలపట్నం :చంద్రబాబుకు మధ్యంతర బెయిల్ రావడంతో పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు ఆధ్వర్యంలో తన కార్యాలయంలో చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. బాణసంచా కాల్చారు. మిఠాయిలు పంచిపెట్టారు. టిడిపి నేతలు నారిపిన్ని సత్తిరాజు, బోడేటి విజయ్, బంగారు తులసిరామ్, మూర్తి పట్నాయక్, దాడి రమేష్‌నాయుడు, నరవ అనూష, యలమంచిలి ప్రసాద్, ప్రతాప్, పట్నాల అరుణ్‌కుమార్, గవ్వ భాస్కర్, కొల్లి అప్పారావు, సువ్వాడ మురళి, అలజంగి శ్రీను, సింహాద్రి, హేమంత్‌వర్మ పాల్గొన్నారు.

పిఎం పాలెం: మధ్యంతర బెయిల్‌పై చంద్రబాబు విడుదల సందర్భంగా తెలుగు యువత ఉపాధ్యక్షులు గర్ గురునాథ్ ఆధ్వర్యంలో పిఎం పాలెం రెండవ బస్‌స్టాప్‌టిడిపి, జనసేన అభిమానులు బాణసంచా సంబరాలు చేశారు. చంద్రబాబు చిత్రపటానికి పాలభిషేకం చేసి, స్వీట్లు పంచిపెట్టారు. రెడ్డి సత్యనారయణ, జనసేన నేత సంతోష్ నాయుడు, పి బబ్బెలు, పోలిశెట్టి నాగేశ్వరరావు, పోతిన రఘు, పోతిన నరేష్, బాబ్జీ,రామకృష్ణ, తాడెల శ్రీను, రౌతు వెంకటరమణ, కె భానుచారి, నక్క రమణ,చిన్న పాల్గొన్నారు.

సింహాచలం: బెయిల్‌పై చంద్రబాబు విడుదలతో వార్డు కార్పొరేటర్ పివి.నరసింహం విశాఖ పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి పాసరల ప్రసాద్, 98వ వార్డు అధ్యక్షులు పంచదార శ్రీనివాసరావు ఆధ్వర్యంలో తొలి పావంచా వద్ద ప్రత్యేక పూజలు చేశారు. సత్తివాని శంకర్ ఆధ్వర్యంలో మిఠాయిలు పంచి పెట్టారు. ఈ సందర్భంగా సైకో పోవాలి సైకిల్ రావాలి అంటూ నినాదాలు చేశారు.కాగా టిడిపి, జనసేన తలపెట్టిన ర్యాలీని గోపాలపట్నం ఎస్ఐ అప్పలనాయుడు అడ్డగించారు.కార్యక్రమంలో టిడిపి నాయకులు రౌతు రాంబాబు మేకల కాసు గోపాల్ శ్రీర కష్ణ వెంకటరమణ బున్ని నాగరాజు పాల్గొన్నారు.

మునగపాక రూరల్ : చంద్రబాబు విడుదల పట్ల టిడిపి నాయకులు, కార్యకర్తలు స్థానిక మెయిన్ రోడ్‌లో బాణసంచా కాల్చి, స్వీట్లు పంచుకొని ఆనందం వ్యక్తం చేశారు. టిడిపి నాయకులు దాడి ముసలినాయుడు, మొల్లేటి సత్యనారాయణ, డొక్కా నాగభూషణం పాల్గొన్నారు.

సబ్బవరం : మండల కేంద్రంలోని ఎన్టీఆర్ జంక్షన్‌లో టిడిపి నేతలు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి, బాణసంచా పేల్చారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు గండి రవికుమార్, మిడతాడ మహాలక్ష్మి నాయుడు, బర్ణికాన సాయినాధరావు, సబ్బవరం సర్పంచ్ డి ప్రసాదరావు పాల్గొన్నారు.

అనకాపల్లి : మండలంలోని తుమ్మపాల గ్రామంలో టిడిపి నాయకులు కర్రి వెంకట సన్యాసినాయుడు, కొణతాల శ్రీనివాసరావు, గొంతిన శ్రీనివాసరావు, నడిపల్లి బోసు బాబు, జనసేన పార్టీ నాయకులు పల్లెల గణేష్ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. పెద్ద ఎత్తున బాణసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు.

టిడిపి జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు ఆధ్వర్యంలో బాణసంచా కాల్చి మిఠాయిలు పంచిపెట్టారు. కోట్ని రామకృష్ణ, బోడి వెంకటరావు, కుప్పిలి జగన్మోహన్, కడిమిశెట్టి నర్సింగరావు, వేదుల సూర్యప్రభ పాల్గొన్నారు.

విశాఖనగరంలో తెలుగు మహిళల సంబరాలు

పద్మనాభంలో టిడిపి నేతల బాణసంచా పేలుళ్లు

దేవరాపల్లి : మండల కేంద్రంలోని టిడిపి కార్యాలయంలో టిడిపి కార్యకర్తలు స్వీట్లు పంచిపట్టారు. బాణసంచా కాల్చారు. మండలంలోని కాశీపురం, మారేపల్లి, మామిడిపల్లి, ఎం.అలమండ, కలిగొట్ల తదితర గ్రామాల్లో టిడిపి కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. టిడిపి నాయకులు గట్రెడ్డి కొండలరావు, గొర్లె దేవుళ్ళు, గుల్లిపల్లి అర్జున, గవిరెడ్డి దేముడు నాయుడు పాల్గొన్నారు.

బుచ్చయ్యపేట : చంద్రబాబు విడుదలపై మండలంలోని పలు గ్రామాల్లో టిడిపి నాయకులు చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి బత్తుల తాతయ్య బాబు, గోకివాడ కోటేశ్వరరావు, కోరుకొండ రవికుమార్, పలు గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

కె.కోటపాడు : చంద్రబాబుకు హైకోర్టు బెయిల్ మంజూరు చేయడం పట్ల టిడిపి మాడుగుల నియోజకవర్గ నాయకులు పైలా ప్రసాదరావు మంగళవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. జగన్ ప్రభుత్వం కక్షపూరితంగా చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించారని ఆరోపించారు.

నక్కపల్లి:చంద్రబాబుకు మధ్యం తర బెయిల్ మంజూరు కావడంతో నక్కపల్లి లో తెలుగుదేశం పార్టీ మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో స్వీట్లు పంచి పెట్టారు. ఉపమాకలో పార్టీ నాయకులు కొప్పిశెట్టి బుజ్జి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు జిల్లా పరిషత్ కో ఆప్షన్ మాజీ సభ్యులు కొప్పిశెట్టి కొండబాబు, నాయకులు చిలువూరి రామ సూర్యనారాయణ రాజు, అడ్డూరి లోవరాజు పాల్గొన్నారు.

చీడికాడ: మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు పోతల చిన్నమనాయుడు ఆధ్వర్యంలో చంద్రబాబు చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే రామానాయుడు పాలాభిషేకం చేశారు. మాజీ జడ్పిటిసి పోతల రమణమ్మ, కోణం జలాశయం చైర్మన్ గండి ముసల్నాయుడు, పార్టీ మండల కార్యదర్శి బి.తాతారావు, సర్పంచ్ కొల్లి సూరినాయుడు పాల్గొన్నారు.

ఎస్.రాయవరం:మండల కేంద్రంలో మాజీ సర్పంచ్ సీనియర్ నాయకులు కందులు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో బాణా సంచా కాల్చారు.

గొలుగొండ: మండలంలోని పలు గ్రామాల్లో టీడీపీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. గొలుగొండ, జోగుంపేట, ఏఎల్‌పురం, కొత్తఎల్లవరం, చోద్యం తదితర గ్రామాల్లో టిడిపి శ్రేణులు బాణాసంచా కాలుస్తూ సంబరాలు జరుపుకున్నారు.

బాబుకు బెయిల్‌పై దేశం యావత్తూ ఆనందం : గంటా

విశాఖ కలెక్టరేట్ : మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు బెయిల్ రావడంపై ఎపితో పాటు దేశం యావత్తు ఆనందంగా ఉందని మాజీ మంత్రి, విశాఖ ఉత్తర ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. చంద్రబాబుకు బెయిల్ లభించిన నేపథ్యంలో ఆయన టిడిపి కార్యాలయంలో మంగళవారం మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా చంద్రబాబు విజయానికి ఢోకా ఉండదన్నారు. ముందు రోజు బెయిల్ కోసం చంద్రబాబు పిటిషన్ వేసిన వెంటనే రాష్ట్రప్రభుత్వం ఆయనపై మరో కేసు నమోదు చేసిందంటే ప్రభుత్వ తీరు ఎంత దుర్మార్గంగా ఉందో తెలుస్తోందన్నారు.

నర్సీపట్నం టౌన్: చంద్రబాబు బెయిల్‌పై విడుదల కావడం హర్షనీయమని మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. తన గృహంలో మీడియాతో మాట్లాడుతూ,ఒక్క కారణం కూడా చూపించకుండా చంద్రబాబును అక్రమ అరెస్టు చేసి 53 రోజులు రిమాండ్‌లో ఉంచడం దారుణమన్నారు. సుప్రీంకోర్టులో కేసు ఉందని అక్కడ కూడా న్యాయం జరగాలని ఆశిస్తున్నామన్నారు. జనసేన, తెలుగుదేశం పార్టీ కలిసి పర్యటిస్తామన్నారు.

వరి సస్యరక్షణపై రైతులకు అవగాహన

పంట పొలాలను పరిశీలిస్తున్న వ్యవసాయశాస్త్రవేత్తలు

ప్రజాశక్తి -ఆనందపురం: ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో పొట్టదశలో ఉన్న వరిపైర్ల సస్యరక్షణపై రైతులకు వ్యవసాయశాస్త్రవేత్తలు అవగాహన కల్పించారు. మంగళవారం మండలంలోని బోని, గొట్టుపల్లి గ్రామాలను సందర్శించిన అనకాపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్తలు డాక్టర్ ఎం.విశాలాక్షి, డాక్టర్ ఎ.శిరీష, విశాఖపట్నం జిల్లా వనరుల కేంద్రం అధికారి సిహెచ్.సుబ్రహ్మణ్యం, వ్యవసాయాధికారి సిహెచ్.సురేష్, ఎఇ సిహెచ్ .సంధ్య రత్నప్రభ పాల్గొని వరిపైర్లను పరిశీలించారు. పొట్టదశలో ఉన్న వరిపైర్లకు యూరియాతోపాటు 20కిలోల పొటాష్‌ను ఎకరానికి వేయాలని సూచించారు. పొట్టదశ నుంచి గింజ గట్టిపడేవరకు వరిపొలంలో కనీసం ఐదు సెంటీమీటర్ల నీరు ఉండాలని సూచించారు. సుడిదోమ ఉధృతి ఎక్కువగా ఉంటే పైమెట్రోజోల్ 120గ్రాములు నీటిలో కలిపిఎకరాకు పిచికారీ చేయాలని సూచించారు. ఆకుముడత నివారణకు ఎసిఫేట్ 300 గ్రాములు నీటిలో కలిపి స్ప్రే చేయాలని సూచించారు.

తగరపువలస : భీమిలి మండలం, సింగనబంద, దాకమర్రి గ్రామాల్లో వరిపంట పొలాలను మంగళవారం ఆర్ఎఆర్ఎస్ శాస్త్ర వేత్తలు డాక్టర్ విశాలాక్షి, డాక్టర్ శిరీషతోపాట జిల్లా వనరుల కేంద్రం అదనపు సంచాలకులు సిహెచ్ సుబ్రమణ్యం, మండల వ్యవసాయ అధికారి బి శివకోమలి, డిఆర్సి, ఎఇ సురేష్, వ్యవసాయ సహాయకులు ఎల్ హరీష్, డి భాగ్య రేఖ సందర్శించారు. ఎంటియు 1121, సాంబ మసూరి రకం వరిపైర్లకు పాము పొడతెగులు, అగ్గి తెగులు ఉన్నట్లు గుర్తించి, దాని నివారణకు హెక్సాకొనాజోల్ 400మిల్లీ లీటర్ల మందును నీటిలో కలిపి ఎకరా ^ పిచికారీ చేయాలని సూచించారు. ఆకుముడత పురుగు నివారణకు కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 300 గ్రాముల ఎకరాకు పిచికారీ చేయాలన్నారు

వైద్యశిబిరం విజయవంతం

వైద్యపరీక్షలను పరిశీలిస్తున్న వైసిపి నేత కెకె.రాజు

ప్రజాశక్తి- సీతమ్మధార : క్వీన్స్ ఎన్ఆర్ఐ ఆసుపత్రి సౌజన్యంతో సీతమ్మధార క్షత్రియ సేవాసమితి ఆధ్వర్యంలో సీతమ్మధార క్షత్రియ కళ్యాణమండపంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన వచ్చింది.ఉత్తర నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త కె.కె రాజు పాల్గొన్నారు. శిబిరంలో కార్డియాలజీ, న్యూరాలజీ, నెఫ్రాలజీ, అంకాలజీ, జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్, గైనకాలజీ స్పెషలిస్ట్ వైద్యులు పాల్గొని రోగులకు ఉచిత సేవలు అందించారు.

కార్యక్రమంలో కార్పొరేటర్ కెవియన్ శశికళ, ఎన్ఆర్ఐ హాస్పిటల్ సిఇఒ చంద్రమౌళి, క్షత్రియ సేవా సమితి ప్రెసిడెంట్ శివాజీరాజు, సెక్రటరీ వర్మ, ట్రెజరర్ శ్రీహరిరాజు, జాయింట్ సెక్రటరీ అంజిబాబు, వైస్ ప్రెసిడెంట్ బుల్లిబాబు, కమిటీ మెంబర్లు నాగరాజు (సెక్యూరిటీ శ్రీను), రాజాం రాజు, కిరణ్ రాజు, గోపి, భారతి, అభి, ప్రవీణ్, 14వ వార్డు నాయకులు బల్లా శ్రీను పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి గ్రీవెన్స్

ప్రజాశక్తి- సీతమ్మధార : ఉత్తర నియోజకవర్గంలో ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త, రాష్ట్ర నెడ్‌క్యాప్ చైర్మన్ కెకె రాజుపార్టీ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్‌కు స్పందన వచ్చింది. నియోజకవర్గంలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన వారి నుంచి అర్జీలను స్వీకరించిన రాజు కొన్నింటిని అక్కడికక్కడే పరిష్కరించారు. మిగతా సమస్యలకు సంబంధించివినతి పత్రాలు, దరఖాస్తులు తీసుకుని, అధికారులతో మాట్లాడి త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

బీమా తక్షణ సాయం అందజేత

బీమా సాయం అందజేస్తున్న ఆనందకుమార్

ప్రజాశక్తి-కరాస: జివిఎంసి 90వ వార్డు గవరవీధికి చెందిన మజ్జి మధుసూదన్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన నేపథ్యంలో బాధిత కుటుంబానికి వైఎస్ఆర్ బీమా కింద రూ.లక్ష మంజూరుకాగా, తక్షణసాయం రూ.పదివేలను మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో పశ్చిమ నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ మృతుని తమ్ముడు మజ్జి జనార్ధనకు అందజేశారు. కార్యక్రమంలో 90వ వార్డు అధ్యక్షులు నమ్మి శ్రీను, ఇన్‌ఛార్జి చుక్కా ప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు

బిఆర్‌టిఎస్ పనుల అడ్డగింత

అధికారులను ప్రశ్నిస్తున్న కార్పొరేటర్, ఇతర నేతలు

ప్రజాశక్తి- సింహాచలం: సింహాచలం తొలి పావంచా నుంచి గోశాల వరకు మిగిలి ఉన్న బిఆర్‌టిఎస్ కారిడార్ పనులను మంగళవారం ప్రొక్లెయినర్‌తో చేపట్టేందుకు సిద్ధమైన జివిఎంసి అధికారులను బాధితులు అడ్డుకున్నారు. విషయం తెలుసుకున్న వార్డు కార్పొరేటర్ పివి. నరసింహం, 98వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పంచదార శ్రీనివాసరావు అక్కడకు చేరుకుని వారికి సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా కార్పొరేటర్ నరసింహం మాట్లాడుతూ,. బిఆర్‌టిఎస్ పనులకు మేము వ్యతిరేకం కాదని, బాధితులకు న్యాయం చేయకుండా పనులు చేపడితే ఎప్పుడైనా అడ్డుకుని తీరుతామని హెచ్చరించారు.

రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలకు

సన్ స్కూల్ విద్యార్థులు

నెట్‌బాల్ పోటీలకు ఎంపికైన సన్ స్కూల్ విద్యార్థులు

ప్రజాశక్తి -భీమునిపట్నం: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 7న నెల్లూరు, కృష్ణా జిల్లాలో జరుగనున్న రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీలకు 14,17 ఏళ్ల విభాగంలో స్థానిక సన్ స్కూల్ విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ కె శ్రీనివాస్ తెలిపారు. ఎంపికైన విద్యార్థులను మంగళవారం పాఠశాలలో అభినందించారు. నెట్ బాల్ టోర్నమెంట్ ఇన్‌ఛార్జి లలిత్‌కుమార్ బహుమతులు అందజేశారు. రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీలకు ఎంపికైన సన్ స్కూల్ విద్యార్థుల్లో 14 ఏళ్ల విభాగంలో 8వ తరగతి విద్యార్థులు ఎన్ సాత్విక్‌రామ్, జి నిఖిత, 9వ తరగతి విద్యార్థులు ఎస్ లోకేష్, కె తన్మశ్రీ, 17 ఏళ్ల విభాగంలో 9వ తరగతి విద్యార్థులు కె తరుణ్, పి మానస, 10వ తరగతి విద్యార్థులు జి శ్రీ రామ్,ఎల్ యషిక ఉన్నారని తెలిపారు.ఎంపిక పోటీల్లో జిల్లా లోని సుమారు 20 పాఠశాలల 350 మంది విద్యార్థులు పాల్గొన్నారు

రొమ్ము కేన్సర్‌కు అపోలోలో అధునాతన వైద్యం

24 గంటల వ్యవధిలోనే కచ్చితమైన రోగ నిర్ధారణ : తక్షణ వైద్యసేవలతో ఉపశమనం

వివరాలు వెల్లడిస్తున్న అపోలో ఆంకాలజిస్ట్‌ల బృందం

ప్రజాశక్తి - ఆరిలోవ : అపోలో ఆసుపత్రి కేన్సర్ వైద్యకేంద్రంలో రొమ్ము కేన్సర్‌ను 24 గంటల వ్యవధిలోనే కచ్చితమైన వ్యాధి నిర్ధారణ చేసే అరుదైన, అధునాతన వైద్యం అందుబాటులోకి వచ్చింది. రొమ్ము కేన్సర్ మాసోత్సవాల్లో భాగంగా మంగళవారం ఆరిలోవ అపోలో ఆసుపత్రి సమావేశ మందిరంలో రొమ్ము కేన్సర్‌పై అవగాహన కార్యక్రమంలో అపోలో కేన్సర్ వైద్య విభాగం, మెడికల్ అండ్ హెమట్ ఆంకాలజీ సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ రాకేష్‌రెడ్డి బోయ, రేడియేషన్ ఆంకాలజీ సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ సుమన్‌దాస్, సర్జికల్ ఆంకాలజీ సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ ఎంపిఎస్ చంద్రకళ్యాణ్ అపోలోలో అందుబాటులో ఉన్న ఆధునిక కేన్సర్ విధానంపై వివరాలు వెల్లడించారు. రొమ్ము కేన్సర్‌పై అవగాహన, ఆధునిక వైద్యవిధానం ద్వారా రోగికి కలిగే ప్రయోజనాలను వివరించారు.

ఈ ఆధునిక వైద్యవిధానం ద్వారా కేన్సర్‌ను 24 గంటల్లోనే కచ్చితంగా అంచనా వేయడానికి మామోగ్రఫీ, అల్ట్రాసౌండ్, బయాప్సీతో సహా అధునాతన డయాగ్నస్టిక్ టెక్నాలజీలు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రాథమిక దశలోనే కేన్సర్‌ను గుర్తించడం ద్వారా రోగులకు మెరుగైన వైద్యం అందించి ఎక్కువ శాతం మందిని ప్రాణాపాయస్థితి నుండి సులభతరంగా రక్షించడంతోపాటు, రోగుల్లో ఆందోళన తగ్గించవచ్చన్నారు.

ఎంఎస్‌ఎంఇ కన్వెన్షన్ సెంటర్ ఏర్పాటుకు కృషి

మాట్లాడుతున్న రాజేశ్వర్‌రెడ్డి

ప్రజాశక్తి -గాజువాక : గాజువాక ఆటోనగర్‌లో ఎంఎస్ఎంఇ మల్టీ యుటిలిటీ కన్వెన్షన్ సెంటర్ ఏర్పాటుకు కృషి చేయనున్నట్లు పరిశ్రమల శాఖ కమిషనర్ సిహెచ్.రాజేశ్వర్‌రెడ్డి వెల్లడించారు. మంగళవారం ఆటోనగర్ వాసవలో జరిగిన వాసవ ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ, మల్టీ ట్రేడ్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్, వెండర్ డెవలప్‌మెంట్ ట్రెనింగ్ సెంటర్ ఫర్ ఇండస్ట్రీస్ నిర్మాణం చేస్తామన్నారు.

ఎన్ఎస్‌ఐసి కార్యాలయాన్ని గాజువాక ఆటోనగర్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. ఇన్సెంటివ్స్ అండ్ సబ్సిడీ ఫర్ ఇండస్ట్రీస్ ఎక్సరసైజ్ సబ్సిడీలు త్వరలో ఇవ్వనున్నట్లు వెల్లడించారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

ప్రజాశక్తి -పిఎం పాలెం : ఎపిఇపిడిసిఎల్ మూడవ జోన్ ఆపరేషనల్ ఇఇ పోలాకి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు 11కెవి పెప్సీ ఫీడర్ మరమత్తుల నిమిత్తం బుధవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పిఎం పాలెం సబ్ స్టేషన్ ఎఇఇ మండల అప్పలనాయుడు తెలిపారు. 45వ సచివాలయం పరిధిలోని బాబానగర్, విజేత సూపర్ మార్కెట్, కారుషెడ్ ఏరియాతదితర ప్రాంతాలలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని, ప్రజలు సహకరించాలని కోరారు.

అప్పన్నను దర్శించిన ప్రముఖులు

ప్రజాశక్తి -సింహాచలం: సింహాద్రి అప్పన్న మంగళవారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. పశ్చిమబెంగాల్ వ్యవసాయ శాఖ మంత్రి బేచారం మున్ని కుటుంబ సభ్యులతో అప్పన్నను దర్శించుకున్నారు. కేంద్రప్రభుత్వ ఎంఎస్ఎంఇ జాయింట్ సెక్రెటరీ గోయల్ దర్శించుకున్నారు. వీరికి ఆలయ అధికారులు ఆలయ సాంప్రదాయ ప్రకారం సాధనంగా స్వాగతం పలికారు. సింహాద్రి అప్పన్న అంతరాలయం, గోదాదేవి సన్నిధిలో ప్రత్యేక పూజలునిర్వహించారు. కప్పస్తంభం ఆలింగనం చేసుకున్నారు. అనంతరం ఆస్థాన మండపంలో అర్చకులు ఆశీర్వదించగా, దేవస్థానం ఇఇ సింగాల శ్రీనివాసమూర్తి అతిథులను దుశ్శాలువాతో సత్కరించి స్వామి చిత్రపటాన్ని, ప్రసాదాన్ని అందించారు.

పలుచోట్ల గడపగడపకూ...

ప్రజాశక్తి- సీతమ్మధార : జివిఎంసి 26వ వార్డు శాంతిపురం సచివాలయం పరిధిలోని అక్కయ్యపాలెం, సంకువానిపాలెం, రామకృష్ణనగర్ ప్రాంతాల్లో వార్డు వైసిపి ఇన్‌ఛార్జి పీలా వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వము కార్యక్రమంలో భాగంగా ఉత్తర నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త, కె.కె రాజు పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్ళి ఇప్పటివరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

కార్యక్రమంలో పాండవ శ్రీను, జెసిఎస్ మండల కన్వీనర్ అమర్ రెడ్డి, నాయకులు రేవతిరావు, నవాబ్, శేషు, అమ్మాజీ, యం.సునీల్, శ్యామల, హరికృష్ణ, బాబ్ జాన్, సుశీల, రమాదేవి, గౌస్య, విజయ్ పాల్, ఫరూక్, జి.లక్ష్మి, లలిత పాల్గొన్నారు.

ఆనందపురం : మండలంలోని పందలపాక పంచాయతీలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు సీతంపాలెం గ్రామంలో ఇంటింటికీ వెళ్లి,లబ్ధిదారులతో మాట్లాడారు. సమస్యలపై ఆరా తీయగా, జగనన్న కాలనీలోరోడ్డు, డ్రైనేజీ, విద్యుద్దీపాలు, శ్మశానవాటిక ం ోడ్డు వంటి సమస్యలను ఎమ్మెల్యేకు విన్నవించగా వాటి పరిష్కారానికి పంచాయతీ నిధుల విడుదలకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు

కార్యక్రమంలో ఎంపిడిఒ ఆడపా లవరాజు, ఆర్‌ఐ

సంక్షేమ పథకాల బ్రోచర్ ఇస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి

మణికంఠ, వైసిపి మండల ప్రెసిడెంట్ బంక సత్యం, జెడ్‌పిటిసి కోరాడ వెంకటరావు, మజ్జి వెంకటరావు, వైస్ ఎంపిపిలు పాండ్రంకి శ్రీను, బొట్ట రామకృష్ణ, సర్పంచ్ నాగేశ్వరరావు, ఎంపిటిసి అప్పల నాయుడు, రౌతు శ్రీను, పినిశెట్టి సింహాచలం నాయుడు, షినగం రామారావు తదితరులు పాల్గొన్నారు.

8న విద్యా సంస్థల బంద్‌ను విజయవంతం చేయాలి

పోస్టర్‌ను ఆవిష్కరించిన నాయకులు

ప్రజాశక్తి -అనకాపల్లి

విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా, కడప స్టీల్ ప్లాంట్ నిర్మాణం చేపట్టాలని కోరుతూ విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో నవంబర్ 8వ తేదీన జరిగే రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని ఆయా సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. స్థానిక కోడుగంటి గోవిందరావు భవనంలో గోడ పత్రికను ఆయా సంఘాల నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెనిన్ బాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రైవేటీకరణ విధానాలలో భాగంగా ఎంతోమంది త్యాగాల ఫలితంగా సాధించుకున్న విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ చేస్తుందన్నారు. దీనిని వ్యతిరేకిస్తూ చేస్తున్న దీక్షలు నవంబర్ 8వ తేదీ నాటికి వెయ్యి రోజులు అవుతున్న సందర్భంగా మరోసారి రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమించాలనే ఉద్దేశ్యంతో విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్‌కు పిలుపు ఇవ్వడం జరిగిందని చెప్పారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత మనందరి పైనా ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయమై చొరవ చూపాలని కోరారు. అలాగే విభజన హామీల్లో భాగంగా కడప స్టీల్‌ప్లాంట్‌ను నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి.బాబ్జి, జి.ఫణీంద్ర కుమార్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వి.కన్నబాబు, వి.రాజు, పిడిఎస్‌ఓ రాష్ట్ర అధ్యక్షులు భాస్కర్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నాయుడు, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న విద్యార్థి, యువజన సంఘాల నేతలు

విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల యాజమాన్య ప్రతినిధులు

యోగ పోటీల్లో రవి కాన్వెంట్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-చోడవరం : ఆంధ్ర యూనివర్సిటీ యోగ విలేజ్‌లో ఇటీవల జరిగిన ఆంధ్రప్రదేశ్ నార్త్ కోస్టల్ డిస్ట్రిక్ట్స్ యోగ పోటీల్లో స్థానిక రవి కాన్వెంట్ విద్యార్థులు వందిరి వెన్నెలశ్రీ ప్రథమ స్థానం, వేపాడ పూర్ణచంద్రరావు ద్వితీయ స్థానం సాధించినట్లు రవి కాన్వెంట్ కరస్పాండెంట్ బంటు మురళి తెలిపారు. వీరికి ఆదాయ పన్నుల శాఖ కమిషనర్ శంకర్ పాండే, ఎయు యోగ విభాగం డైరెక్టర్ భానుకుమార్ చేతుల మీదుగా బహుమతులు తీసుకున్నట్లు పేర్కొన్నారు. నవంబర్‌లో పశ్చిమ బెంగాల్‌లో జరగబోయిన జాతీయస్థాయి యోగ పోటీల్లో పాల్గొంటారని యోగ గురువు పుల్లేటి సతీష్ తెలిపారు. ఈ విద్యార్థులను రవి కాన్వెంట్ ఏవో బంటు శేఖర్, ఉపాధ్యాయులు అభినందించారు.

రూ.16 కోట్లతో లింకు రోడ్ల నిర్మాణం

ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ

ప్రజాశక్తి-చోడవరం : 16 కోట్ల రూపాయలతో నియోజకవర్గంలోని ప్రధాన రహదారులను కలుపు లింకు రోడ్ల నిర్మాణం పూర్తవుతున్నట్లు ప్రభుత్వ విప్, స్థానిక శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మేడివాడ నుండి కానాడ వరకు, చోడవరం నుండి తిమ్మనపాలెం, గౌరీపట్నం రోడ్డు నుండి వడ్డాది వరకు, అర్జాపురం నుండి చినపాచిలు వరకు, బీటీ రోడ్డు నుండి రాజుపాలెం వరకు, చలిసింగి గ్రామానికి రోడ్డు నిర్మాణాలు పూర్తవుతున్నాయని పేర్కొన్నారు. చోడవరం నుండి గవరవరం, గోవాడ నుండి భోగాపురం, అంబేరుపురం నుండి రాయిపురాజుపేట, చోడవరం నుండి లక్ష్మీపురం వరకు ఇప్పటికే రోడ్ల నిర్మాణాలు పూర్తయినట్లు వెల్లడించారు. చోడవరం మెయిన్ రోడ్డు పనులు కూడా జరుగుతున్నాయని, కల్వర్టు పనులు పూర్తయిన వెంటనే సదర్ కాంట్రాక్టర్ రోడ్డు నిర్మాణ పనులు చేపడతారని తెలిపారు. నియోజకవర్గం మెయిన్ రోడ్‌లో ఉన్న అన్ని ప్రధాన గ్రామాల వద్ద సీసీ రోడ్డు నిర్మాణాలు జరుగుతాయని, ఇప్పటికే చోడవరం పట్టణంలో సిసి రోడ్డు ఓ లేయర్ వేయడం జరిగిందని, త్వరలోనే పూర్తిస్థాయిలో రోడ్డు నిర్మాణం జరుగుతుందని వెల్లడించారు.

క్రీడలు, సాంస్కృతిక పోటీల్లో లా విద్యార్థుల ప్రతిభ

విజేతలతో లా వర్సిటీ అధికారులు

ప్రజాశక్తి-సబ్బవరం

ఛత్తీస్‌గఢ్‌లోని రాయ్‌పూర్‌లో హిదయతుల్లా నేషనల్ లా యూనివర్సిటీ (హెచ్ఎన్ఎల్‌యు) నిర్వహించిన వార్షిక క్రీడలు, సాంస్కృతిక ఉత్సవం కొలోసస్-23 పోటీల్లో స్థానిక దామోదరం సంజీవయ్య నేషనల్ లా యూనివర్సిటీ విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. పలు పోటీల్లో బహుమతులను సాధించినట్లు వర్సిటీ ఉప కులపతి ప్రొఫెసర్ డి.సూర్యప్రకాశరావు వెల్లడించారు. ఆ వివరాలు... డిఎస్ఎన్ఎల్‌యూ విద్యార్థులు వాలీబాల్, ఫుట్‌బాల్, బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్, ఇ-స్పోర్ట్స్, చెస్, క్యారమ్స్, సోలో డ్యాన్స్, సోలో సింగింగ్‌లలో పాల్గొని గెలుపొందారు. అశుతోష్ శర్మ, శివాంశ్ భలేరావ్, వైశాక్ వి, ఫ్రాన్సిస్ పియస్, మిన్హాజ్ నజీర్, శరద్ సింగ్, మాన్వీ సింగ్, ప్రయాగ్‌లతో కూడిన జట్టు ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుంది. ఫిఫా-23లో శివాంశ్ భలేరావ్ బంగారు పతకం, మాన్వీ సింగ్ 1500 మీటర్ల రేసులో స్వర్ణం సాధించారు. శోభన్ రెడ్డి లాంగ్ జంప్‌లో రజత పతకాన్ని అందించారు. 4X100 మీటర్ల రిలే రేసులో శరద్ సింగ్, అశుతోష్ బెహెరా, శోభన్ రెడ్డి, దూపట్టి ఆకాష్‌ల బృందం కాంస్య పతకాలను పొందారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ డి.సూర్యప్రకాశరావు పతకాలను సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ జోగి నాయుడు, స్పోర్ట్స్ ఫ్యాకల్టీ కన్వీనర్ భరత్ కుమార్, ఫిజికల్ డైరెక్టర్ ఓఎం రాజు తదితరులు పాల్గొన్నారు.

సాధికారత లేని యాత్ర : వెంకన్న

ప్రజాశక్తి-దేవరాపల్లి : వైసిపి ప్రభుత్వం సామాజిక సాధికార యాత్ర పేరుతో ఎన్నికల ప్రచార యాత్ర కాస్త ముందుగా ప్రారంభించింది తప్పా ఆ యాత్రలో సాధికారత ఏ మాత్రం కనిపించడం లేదని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.వెంకన్న మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సాధికారత, సామాజిక ప్రయోజనం కంటే రాజకీయ లబ్ధికే పడుతున్న తాపత్రయం ఎక్కువగా కనబడుతోందని విమర్శించారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు ఎంతవరకు నెరవేర్చిందో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. సాధించిన సాధికారత ఫలితాలు శ్వేతపత్రంలో తెలియజేయాలని కోరారు.

రైతులకు విద్యుత్‌శాఖ షాక్

- రెండు రోజులుగా వ్యవసాయ మోటార్లకు కరెంట్ సరఫరా నిలుపుదల
- ఆందోళనలో రైతులు

ప్రజాశక్తి -బుచ్చయ్యపేట

వరుణుడు ముఖం చాటేయడంతో వేసిన వరి పంటను ఏదో విధంగా వ్యవసాయ బోర్ల ద్వారానైనా దక్కించుకోవాలని ప్రయత్నిస్తున్న రైతాంగానికి విద్యుత్ శాఖ షాక్ ఇచ్చింది. రెండు రోజులుగా మండలంలోని వడ్డాది విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో వ్యవసాయ మోటార్లకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వడ్డాది విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో వడ్డాది, విజయరామరాజుపేట, కుమందానుపేట, మంగళాపురం తదితర గ్రామాల్లో సుమారు 1600 వరకు వ్యవసాయ మోటార్ల కనెక్షన్లు ఉన్నాయి. కొద్ది కాలంగా వర్షాలు కురవకపోవడంతో వ్యవసాయ మోటార్ల ద్వారా వందలాది ఎకరాల్లో రైతులు వరి పంటకు నీరును పెడుతున్నారు. అయితే రెండు రోజులుగా పూర్తిస్థాయిలో విద్యుత్ సరఫరా లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఎండలు సైతం మెండుగా కాస్తుండడంతో పంట పొలాల్లో తడి ఆరిపోయి భూములు నెర్రెలు వేసే పరిస్థితికి వచ్చాయి. దీంతో పలువురు రైతులు అధికారులకు ఫోన్లు చేస్తున్నారు. దీనిపై విద్యుత్ శాఖ డిఈ అప్పలనాయుడును వివరణ కోరగా విద్యుత్ సరఫరాలో సాంకేతిక సమస్యల వల్ల పూర్తిస్థాయిలో వ్యవసాయ మోటార్లకు సరఫరా జరగలేదని, లోడు సమస్య వలన ఫీడర్ల వారీగా విద్యుత్ సరఫరా చేస్తున్నామని తెలిపారు.

దేశ సమైక్యత, సమగ్రత అందరి లక్ష్యం కావాలి

అనకాపల్లి జిల్లా ఎస్పీ మురళీకృష్ణ

ప్రజాశక్తి-అనకాపల్లి

దేశ సమైక్యత, సమగ్రత అందరి లక్ష్యం కావాలని జిల్లా ఎస్‌పి కెవి.మురళీకృష్ణ పిలుపునిచ్చారు. సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ జయంతి సందర్భంగా జాతీయ సమైక్యతా దినోత్సవంలో భాగంగా పటేల్ చిత్రపటానికి ఎస్పీ మురళీకృష్ణ పూలమాల వేసి నివాళులర్పించారు. రాష్ట్రీయ ఏక్తా దివాస్ పరుగును రింగ్ రోడ్డు జంక్షన్ వద్ద జెండా ఊపి ప్రారంభించారు. అనకాపల్లి నాలుగు రోడ్ల జంక్షన్ వద్ద మానవహారంగా ఏర్పడి, పోలీస్ అధికారులు, విద్యార్థులతో రాష్ట్రీయ ఏక్తా దివస్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ అనేక రాచరిక రాష్ట్రాలను భారత యూనియన్‌లో చేయడంలో సర్దార్ పటేల్ కీలకపాత్ర పోషించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు బి.విజయభాస్కర్, పి.సత్యనారాయణరావు, డిఎస్పీలు వి.సుబ్బరాజు, మళ్ల మహేశ్వరరావు, పి.నాగేశ్వరరావు, అనకాపల్లి రూరల్ సర్కిల్ సిఐ రవికుమార్, అనకాపల్లి టౌన్ ఎస్సై సింహాచలం, ఏఆర్ ఎస్సై ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

దువ్వాడ విఎస్ఇజెడ్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

దువ్వాడ విఎస్ఇజెడ్‌లో...

ఉక్కునగరం : దువ్వాడ విఎస్ఇజెడ్‌లో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా రాష్ట్రీయ ఏక్తా దివస్ నిర్వహించారు. ఐఆర్ఎస్ఎఇ జోనల్ డెవలప్‌మెంట్ కమిషనర్ శ్రీనివాస్ ముప్పాళ్ల పాల్గొని, విఎస్ఇజెడ్ అధికారులు, కస్టమ్స్, సెక్యూరిటీ అధికారులతోపాటు స్థానికులతో తెలుగు, ఇంగ్లీష్‌లలో సమైక్యతా ప్రతిజ్ఞ చేయించారు. దేశ సమైక్యతకు సర్దార్‌వల్లభాయి పటేల్ సేవలను విఎస్ఇజెడ్ జాయింట్ డెవలప్‌మెంట్ కమిషనర్ రోషిణి అపరంజి కొనియాడారు. స్థానిక సంస్కృతి గ్లోబల్ పాఠశాల విద్యార్థులతో రన్‌ఫర్ యూనిటీ నిర్వహించి, ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో జాయింట్ డెవలప్మెంట్ కమిషనర్ ఆర్ఎ.ప్రవీణ్, కస్టమ్స్ డిప్యూటీ కమిషనర్ వరప్రసాద్ వర్మ పాల్గొన్నారు.

స్టీల్‌ప్లాంట్‌లో

ఉక్కునగరం: సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని ఉక్కు స్టేడియంలో స్టీల్‌ప్లాంట్ క్రీడలు, విజిలెన్స్ విభాగాలు సంయుక్తంగా ఏక్తా దివస్ రన్‌లో స్టీల్‌ప్లాంట్ సిఎండి అతుల్ భట్ పాల్గొన్నారు బెలూన్లను గాలిలోకి వదిలారు. ఉద్యోగులు, వివిధ పాఠశాలల విద్యార్థులతో ఉక్కు స్టేడియం నుంచి సెక్టార్-6 అంబేద్కర్ పార్క్ వరకు రన్ ఫర్ యూనిటీ వాక్‌లో పాల్గొన్నారు. చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ ఎస్ కరుణరాజు, ఉక్కు మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రెటరీ సంజయ్‌రాయ్, అధికారులు సమీనాథన్, అజిత్ కుమార్ సక్సేన, డికె.మహంతి ఎస్‌సి పాండే పాల్గొన్నారు

ఇంజినీరింగ్‌తో ఉజ్వల భవిష్యత్తు

మాట్లాడుతున్న మురళీకృష్ణ

ప్రజాశక్తి-అనకాపల్లి : ఇంజినీరింగ్ విద్యతో ఉజ్వల భవిష్యత్ ఉంటుందని కాకినాడ జెఎన్‌టియూ డైరెక్టర్ ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ప్రొఫెసర్ కెవిఎస్‌జి మురళీకృష్ణ అన్నారు. దాడి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో "ది జాయ్ ఆఫ్ ఇంజినీరింగ్ ఎడ్యుకేషన్" అనే అంశంపై మొదటి సంవత్సరం ఇంజనీరింగ్ విద్యార్థులకు మంగళవారం ప్రాథమిక ఇంజనీరింగ్ నైపుణ్యాలపై ప్రేరణాత్మక, ఓరియంటేషన్ సెషన్‌ను నిర్వహించారు. రిసోర్స్ పర్సన్‌గా వ్యవహరించిన మురళీకృష్ణ మాట్లాడుతూ సరైన ప్రణాళికతో కూడిన క్రమశిక్షణతో కూడిన విధానం మాత్రమే విద్యార్థులను జీవితంలో రాణించేలా చేస్తుందని తెలిపారు. ప్లేస్‌మెంట్లకు సంబంధించి విలువైన ఇన్‌పుట్‌లు, మార్గదర్శకత్వం అందించినందుకు కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్. వైకుంఠరావు, కెరీర్ గైడెన్స్ సెల్ కోఆర్డినేటర్ పల్లా వెంకట మురళి మాట్లాడుతూ విద్యార్థి అభివృద్ధికి తోడ్పాటునందించేందుకు ఇన్స్టిట్యూట్ ఏ అవకాశాన్ని వదిలిపెట్టడం లేదన్నారు. హెచ్ఓడి డాక్టర్ సి.హెచ్.ప్రభాకరరావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

అసంఘటిత రంగ కార్మికులకు ఈ-శ్రమ కార్డులు

ప్రజాశక్తి-చోడవరం : అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులందరికీ కార్మిక శాఖ ద్వారా ఈ-శ్రమ కార్డులు ఇవ్వబడతాయని చోడవరం కార్మిక శాఖ సహాయ అధికారి పి సత్యనారాయణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆశ, అంగన్వాడీ, సామిల్లుల్లో పనిచేసే కార్మికులు, పారిశుధ్యం, గ్రామ వాలంటీర్లు, పంచాయతీలో పనిచేసే ఇతర సిబ్బంది, చిన్న పరిశ్రమల్లో పనిచేసే కార్మికులు, వృత్తి పనివారు ఈ కార్డులను పొందవచ్చని పేర్కొన్నారు. గుర్తింపు కార్డు పొందిన వారికి రెండు లక్షల రూపాయలు ప్రమాద బీమా కేంద్ర ప్రభుత్వం ద్వారా అందించడం జరుగుతుందన్నారు. 60 ఏళ్ల దాటిన ప్రతివారికీ పింఛను అందిస్తామన్నారు. మరిన్ని వివరాల కోసం 9948037377 నెంబర్కు సంప్రదించాలని సత్యనారాయణ కోరారు.

పౌర హక్కులపై అవగాహన కలిగి ఉండాలి

ప్రజాశక్తి -అనకాపల్లి : పౌర హక్కులపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని తహశీల్దారు గంగాధర్, జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు రేబాక మధుబాబు అన్నారు. స్థానిక ఆరవ సచివాలయంలో మంగళవారం పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు పౌర హక్కులపై అవగాహన కల్పించారు. ఏఎంసీ కాలనీ వాసులు తాగడానికి మంచి నీరు లేదని, డ్రైనేజీ వ్యవస్థ బాగోలేదని, 2006లో ప్రభుత్వం కట్టించినటువంటి అపార్ట్మెంట్ శిథిలావస్థకు చేరి కూలిపోయే పరిస్థితిలో ఉన్నాయని, అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదని వాపోయారు. 200 కుటుంబాలు ఈ కాలనీలో జీవిస్తున్నాయని, ఊరంతా శుభ్రపరుస్తున్న తమ పరిస్థితి మరింత అధ్వానంగా ఉందని వెల్లడించారు. ఈ విషయాలను జిల్లా కలెక్టర్, జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారం అయ్యే దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ఎన్ కుమారి, హెచ్డబ్ల్యుఓ రామయ్య, సచివాలయం సిబ్బంది, గ్రామ పెద్దలు కటారి నూకరాజు, మాధవ్ పాల్గొన్నారు.

పట్టణ సమస్యలపై వినతి

ప్రజాశక్తి- అనకాపల్లి : అనకాపల్లి పట్టణ ప్రజల సమస్యలను అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు నాలుగు సంవత్సరాలుగా తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారని, తక్షణమే ఆ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో జివిఎంసి జోనల్ కమిషనర్ వెంకటరమణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ ప్రజల సమస్యలపై నిరంతరం ప్రజా పోరాటం చేస్తున్నా స్థానిక మంత్రి, ఎంపీ పట్టించుకోవడం లేదన్నారు. మున్సిపల్ ఆఫీస్ వద్దనున్న కంపోస్ట్ యార్డ్ వల్ల చుట్టుపక్కల ప్రజలే కాకుండా మున్సిపల్ హైస్కూల్ విద్యార్థులు చాలా అనారోగ్యానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే కంపోస్ట్ యార్డ్ని తరలించాలన్నారు. తాగునీరు రోజుకి ఒక గంట మాత్రమే ఇస్తున్నారని, అది కూడీ బురదతో కూడిన నీరు వస్తుందని పేర్కొన్నారు. కనీసం రోజుకి ఉదయం 3 గంటలు, సాయంత్రం మూడు గంటలు నీటి సరఫరా చేయాలని కోరారు. కాలువల్లో పూడికలు తొలగించాలన్నారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు విల్లూరి పైడారావు, బొడ్డేడ అప్పారావు, బొట్టా చిన్ని యాదవ్, సూదికొండ మాణిక్యాలరావు, ఆళ్ల ప్రవీణ్ కుమార్, బండి అప్పారావు, బొబ్బిలి గోవిందరాజులు, బొడ్డు సోమరాజు, బరిణికాన సూరిబాబు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

ప్రజాశక్తి- మునగపాక రూరల్ : మండల కేంద్రం మునగపాకలో త్వరలో నిర్మాణం కానున్న వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి గ్రామస్తులు, సంఘ సేవకులు ఆడారి దానకర్ణ 3 లక్షల ఏడు వేల రూపాయలు తన వంతు విరాళంగా అందజేశారు. ఈ మేరకు మంగళవారం వైసిపి జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్కు ఈ మొత్తాన్ని అందజేశారు. కార్యక్రమంలో దాసరి అప్పారావు, టెక్కలి వీర కొండలరావు, సూరిశెట్టి కన్నారావు, ఆడారి లక్ష్మణరావు, పెంటకోట ఆదినారాయణ, వెలగ శ్రీనివాసరావు, మల్ల ముసలి నాయుడు, పెంటకోట శ్రీను తదితరులు పాల్గొన్నారు.

విరాళం అందజేస్తున్న దానకర్ణ తదితరులు

వెలుగు అక్రమాలపై విచారణ

బాధితులందరికీ న్యాయం చేస్తాం : పీడీ వెల్లడి

విచారణలో మాట్లాడుతున్న సిపిఎం మండల కన్వీనర్ గంటా శ్రీరామ్

ప్రజాశక్తి -అనకాపల్లి

మండలంలోని సత్యనారాయణపురం గ్రామ పంచాయతీ పరిధిలో వెలుగు సిబ్బంది చేసిన అవినీతిపై డిఆర్డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ లక్ష్మీపతి, అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ డైజీ తదితరులు సత్యనారాయణపురం దిబ్బల మీద నల్ల మారమ్మ గుడి వద్ద మంగళవారం విచారణ చేపట్టారు. ఈ అవినీతిపై సోమవారం స్పందన కార్యక్రమంలో ఐద్వా జిల్లా నాయకులు డిడి వరలక్ష్మి, జి సుభాషిణి, ఉపమాక లోవలక్ష్మి, బోడి నూకరత్నం తదితరులు కలెక్టర్ జిల్లా కలెక్టర్ రవి పట్టన్శెట్టికి చేసిన ఫిర్యాదు మేరకు ఆయన స్పందించి విచారణకు ఆదేశించారు. ఈ నేపథ్యంలో మంగళవారం జరిగిన విచారణ సందర్భంగా బాధిత మహిళ పెదపూడి శృతి మాట్లాడుతూ తన పేరును హెచ్డిఎఫ్సి బ్యాంకు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ ఇండియా మూడు గూపులలో చేర్చి డ్వాక్రా గ్రూపులను ఏర్పాటు చేసి నగదు కాజేసిందని తెలిపారు. మరో బాధిత మహిళ బోడి ఝాన్సీ తాను బ్యాంకుకు వెళ్లకుండానే తన పేరుపై బ్యాంకు రుణం చేసి నిధులు డ్రా చేశారని చెప్పారు. వెలుగు సిబ్బంది గ్రామ సమైక్య సంఘం మీటింగ్లు పెట్టలేదని కొంతమంది బాధితులు తెలిపారు. వెంకట సాయి, సిరిబగవది, పద్మావతి, శ్రీ బాలాజీ, ఉదయభాను పేరుతో బోగస్ డ్వాక్రా గ్రూపులు ఏర్పాటు చేసి బ్యాంకు ఆప్ ఇండియాలో ఒక్కో గ్రూపు పేరుపై 15 లక్షల రూపాయలు రుణం తీసుకున్నారని తెలిపారు. అలాగే కొత్తూరు పంచాయతీలో 2 బోగస్ డ్వాక్రా గూపులు ఏర్పాటు చేశారన్నారు. మొత్తం 7 గ్రూపుల పేరుతో బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్వారా కోటి 5 లక్షలు రూపాయలను వెలుగు, బ్యాంకు అధికారులు కాజేశారని తెలిపారు.

ఐద్వా జిల్లా కార్యదర్శి డిడి వరలక్ష్మి మాట్లాడుతూ ఈ డ్వాక్రా అవినీతిపై సమగ్ర విస్తరణ జరిపి బాధితులకు తగు న్యాయం చేయాలని కోరారు. సిపిఎం మండల కన్వీనర్ గంటా శ్రీరామ్ మాట్లాడుతూ ఒక గ్రూపులో సభ్యురాలిగా ఉండగా రెండో గ్రూపు ఏర్పాటు చేయడానికి వీలులేదని, ఒక గ్రూప్ నుంచి ఇద్దరు ముగ్గురు తీసుకుని వచ్చి కొత్తగా బోగస్ డ్వాక్రా గ్రూపులను ఏర్పాటు చేసి నిధులు కాజేశారని తెలిపారు. బ్యాంక్ అధికారులు రిజర్వ్ బ్యాంక్ గైడెలైన్స్ పాటించలేదన్నారు. ఇందులో వెలుగు అధికారుల పర్యవేక్షణ లోపం ఉందన్నారు. అనేక విషయాలను బ్యాంక్ అధికారులు, వెలుగు సిబ్బంది కుమ్మక్కై దాస్తున్నారని తెలిపారు.

దీనిపై వెలుగు సిబ్బంది సరిగా స్పందించకపోవడంతో డిఆర్డిఏ పిడి లక్ష్మీపతి ఆగ్రహం వ్యక్తం చేశారు. సభ్యులందరికీ ఎంక్వయిరీ విషయం ఎందుకు చెప్పలేదని మండిపడ్డారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి బాధితులందరికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. సభ్యులందరికీ తెలియజెప్పి తిరిగి బుధవారం సత్యనారాయణపురం దేవాలయం వద్ద గ్రామసభను ఏర్పాటు చేసి బహిరంగంగా విచారణ చేపడతామని, బాధితులందరూ లిఖితపూర్వకంగా తెలియజేయాలని కోరారు.

ఎఐటియుసి 104వ ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి-అనకాపల్లి

ఆలిండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ 104వ ఆవిర్భావ దినోత్సవం స్థానిక సిపిఐ కార్యాలయం వద్ద మంగళవారం నిర్వహించారు. సంఘం పతాకాన్ని ఏఐటియుసి మండల అధ్యక్షులు శ్రీరామదాసు అబ్బులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి అనకాపల్లి జిల్లా కన్వీనర్ వైఎన్. భద్రం మాట్లాడుతూ స్వాతంత్రానికి పూర్వమే కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం పుట్టిన మొట్టమొదటి కార్మిక సంఘం ఏఐటీయూసీ అని పేర్కొన్నారు. ఈ సంఘం పోరాట ఫలితంగానే అనేక కార్మిక చట్టాలు చేశారని, కనీసం వేతనం చట్టం, వారాంతపు సెలవులు, పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా, మహిళలకు ప్రత్యేక సెలవులు వంటివి సాధించినట్లు చెప్పారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు రాజాన దొరబాబు, రైతు సంఘ నాయకులు కోరుబిల్లి శంకర్రావు, ఫణీంద్ర, మత్తుర్తి సూరిబాబు, సత్యనారాయణ, కెవి రమణ, అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

సీతమ్మధార : కార్మిక హక్కుల పరిరక్షణకు అన్ని కార్మిక సంఘాలను ఏకతాటిపైకి తెచ్చి, ఉమ్మడి పోరాటాల నిర్వహణకు ఎఐటియుసి సన్నద్ధం కావాలని ఆ యూనియన్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు చలసాని రామారావు పిలుపునిచ్చారు. మంగళవారం ఎఐటియుసి 104వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా పౌరగ్రంథాలయంలో ఎఐటియుసి కార్మిక జెండాను యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జిఎస్జె అచ్యుతరావు ఆవిష్కరించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు ఎం మన్మధరావు అధ్యక్షతన జరిగిన సభలో రామారావు మాట్లాడుతూ, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తూ, కార్పొరేట్లకు ఊడిగం చేస్తోందని విమర్శించారు. ప్రశ్నించే కార్మిక నాయకులపై కేసులు బనాయించి ఇబ్బందులకు గురుచేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలకు వ్యతిరేకంగా పోరాటాల రూపకల్పనకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు సిహెచ్ మసేన్, జాతీయ ఉపాధ్యక్షులు డి ఆదినారాయణ, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు మాట్లాడారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా డిప్యూటి ప్రధాన కార్యదర్శి బి వెంకటరావు, నాయకులు రెహమాన్, కె సత్యంజనేయ, వామనమూర్తి, రాంబాబు, జె డి నాయుడు పాల్గొన్నారు.

సీతమ్మధార : సీతమ్మధార జంక్షన్లో ఏఐటియుసి వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఎర్రజెండాను జెవి ప్రభాకర్ జెండా ఆవిష్కరించారు. ఎఐటియుసి ఆవిర్భావం, కార్మిక సంక్షేమానికి వారి సమస్యల పరిష్కారానికి యూనియన్ సేవలను ఎఐటియుసి రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు జి వామనమూర్తి జేవి ప్రభాకర్ వివరించారు. ఈనెల 26 27 తేదీల్లో కార్మికులు, ఉద్యోగులు రైతాంగం దేశవ్యాప్త ఆందోళన విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రావి కృష్ణ, వి దాలినాయుడు, బి.దుర్గారావు, అడ్డూరి శంకర్, కె.శంకర్, బి నరసింహులు, జి అప్పన్న, విజయమ్మ, చిన్నమ్మలు పాల్గొన్నారు.

రూ.10 లక్షలతో అన్నమయ్య పార్కు అభివృద్ధి

ప్రజాశక్తి-అనకాపల్లి : అన్నమయ్య పార్కు అభివృద్ధి పనులకు ఎంపీ లాడ్స్ నిధులు 10 లక్షలు విడుదల చేసినట్టు పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ సత్యవతి తెలిపారు. ఈ మేరకు మంగళవారం అధికారులతో కలిసి పార్కును పరిశీలించారు. సిమెంట్ బెంచులు, వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్, వివిధరకాల పూల మొక్కలు, లైటింగ్ సదుపాయము, తాగునీరు మొదలగు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ సందీప్, చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ రామారావు, వైసిపి జిల్లా గ్రీవెన్స్ అధ్యక్షులు డాక్టర్ కె విష్ణుమూర్తి, జిల్లా స్పోర్ట్స్ ఇంచార్జి రమణ, ఇంజనీరింగ్ అధికారులు, హార్టికల్చర్ ఆఫీసర్, వైసిపి నాయకులు జగన్ తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదు చేస్తున్న బాధిత సెక్యూరిటీ గార్డులు

జీతాలు చెల్లించకపోవడంపై పోలీసులకు ఫిర్యాదు

ప్రజాశక్తి-రాంబిల్లి : మండలంలోని సెజ్ పరిధిలో ఉన్న వివిధ కంపెనీల్లో థండర్ బోల్ట్ సెక్యూరిటీ సంస్థ ద్వారా పని చేసిన సుమారు 18 మంది సెక్యూరిటీ గార్డులకు ఆ సంస్థ జీతాలు చెల్లించకపోవడంపై సిఐటియు ఆధ్వర్యాన బాధితులు మంగళవారం రాంబిల్లి పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు జి.దేముడునాయుడు, సోమనాయుడు మాట్లాడుతూ థండర్ బోల్డ్ సెక్యూరిటీ సంస్థ 18 మంది సెక్యూరిటీ గార్డుల చేత పని చేయించుకొని లక్షా 80 వేల రూపాయలు జీతాలు చెల్లించలేదని తెలిపారు. జీతం కోసం ఆ సంస్థ కార్యాలయంలో చుట్టూ అనేక సార్లు తిరిగిన జీతం ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని, సమస్య చెప్పుకుందామని సంస్థ ఎండీకి ఫోన్ చేసిన స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాత్రి పగలు లేకుండా డ్యూటీలు చేసిన జీతం ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. సెక్యూరిటీ గార్డులకు రావాల్సిన జీతం ఇప్పించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేరుగు రామకృష్ణ, రమేష్, బంగార్రాజు, పి.శ్రీనివాసరావు, కె నాగలక్ష్మి, టి అప్పారావు పాల్గొన్నారు.

విద్యార్థులకు పోటీలు

ప్రజాశక్తి-అనకాపల్లి : ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని స్థానిక పట్టణ బాలికల ఉన్నత పాఠశాలలో సిద్ధార్థ సోషల్ సర్వీస్ అండ్ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షులు బల్లా నాగభూషణం అధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు కె.రుధిరా రాణి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగ ఫలం-ఆంధ్ర రాష్ట్ర అవతరణం అన్న అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోటీలలో 40 మంది విద్యార్థినులు పాల్గొనగా ఐదుగురు విజేతలకు హెచ్ఎం రుధిరారాణి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు, సిద్దార్థ మెరిట్ మెడల్స్, పెన్నులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వినకోట నీలేశ్ గుప్తా, రొబ్బి మల్లేశ్వర రావు, పట్నాల కృష్ణ మోహన్, కొత్తుర్తి రామారావు, హైస్కూల్ ఉపాధ్యాయులు టి.సంధ్య, సిహెచ్.మహాలక్ష్మి, పి.దేవి, బి.తులసి దేవి, పాల్గొన్నారు.

ఇందిరా గాంధీకి నివాళి

ప్రజాశక్తి- కశింకోట : మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం మండలం కేంద్రం కశింకోటలో ఘనంగా నిర్వహించారు. ఇందిరాగాంధీ విగ్రహానికి కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కత్తెర శ్రీధర్, సత్యనారాయణ స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ సేనాపతి ఈశ్వర్ రావు(రాజు) పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లడుతూ భారత దేశానికి 15 సంవత్సరాలు ప్రధానిగా విశిష్ట సేవలు అందించారని కొనియాడారు. గరీభా హటావో నినాదంతో దేశంలో పేదరికాన్ని నిర్మూలించడానికి బృహత్తర ప్రణాళిక రూపొందించారని తెలిపారు. బ్యాంక్లు జాతీయకరణ వంటి విప్లవాత్మకమైన నిర్ణయాలతో దేశ ప్రజలకు సేవ చేశారని చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మలపురెడ్డి కోటేశ్వరరావు, అబ్దుల్ హక్, బోయిన భాను మూర్తి యాదవ్, కెవి మాణిక్యం, బి.బాల మురళి పాల్గొన్నారు.

విశాఖ కలెక్టరేట్ : మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 39వ వర్ధంతి సందర్భంగా మంగళవారం జైలు రోడ్డు జంక్షన్లో ఉన్న ఆమె విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ అధ్యక్షుడు గొంప గోవిందరాజులు, ఉపాధ్యక్షుడు కాకినాడ చినబాబు, నగర మైనారిటీ సెల్ అధ్యక్షుడు బాషా, కె.సూర్యనారాయణ, న్యాయవాది కె.శ్రీనివాస్, వరాలమ్మ, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

కశింకోటలో నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

తనిఖీ చేస్తున్న కార్యదర్శి వెంకటరావు

గ్రంథాలయంలో రికార్డుల తనిఖీ

ప్రజాశక్తి -నక్కపల్లి :మండలంలోని చినదొడ్డిగల్లు గ్రంథాలయాన్ని ఉమ్మడి జిల్లాల గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆర్‌సిహెచ్ వెంకటరావు మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిరుద్యోగ యువతీ యువకులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కాంపిటేషన్ సంబంధించిన పుస్తకాలను గ్రంథాలయాల్లో అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. చిన దొడ్డుగల్లు, ఉపమాక గ్రంథాలయ భవనాలకు మరమ్మత్తు పనులు చేపట్టేందుకు ప్రతిపాదనలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి జనార్దన్ పాల్గొన్నారు.

రెవెన్యూ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

ఆర్‌డిఒ జయరాం

సిబ్బందితో సమావేశమైన ఆర్‌డిఒ

ప్రజాశక్తి-కోటవురట్ల:అసైన్డ్ భూములు కేటాయించిన వారికి హక్కులు కల్పించే విషయం పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని రెవెన్యూ డివిజనల్ అధికారి వెంకట జయరాం సూచించారు. మంగళవారం ఆయన తహశీల్దార్ కార్యాలయంలో సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా అసైన్డ్ భూముల వివరాలపై ఆరా తీశారు. మండలంలో జరుగుతున్న సమగ్ర భూ సర్వే వివరాలు అడిగి తెలుసుకున్నారు. జగనన్నకు చెబుదాం ఫిర్యాదులు పరిశీలించారు. మండలంలో పలు గ్రామాలలో ఎంపిక చేసిన పోడు భూముల హక్కుల కల్పన జాప్యం చేయరాదని త్వరితగతిన అర్హులకు అందజేయాలని సూచించారు. అనంతరం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ, పలు గ్రామాలలో గుర్తించిన అసైన్డ్ భూములపై పూర్తి స్పష్టత వచ్చిన తర్వాతే హక్కు కల్పించే విషయంలో నిర్ణయం తీసుకుంటామన్నారు. హక్కుదారులను ఎంపిక చేసే విషయం పట్ల పారదర్శకంగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు జానకమ్మ, ఉప తహసీల్దారు సోమశేఖర్, గ్రామ రెవెన్యూ అధికారులు, విలేజ్ సర్వేయర్లు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న శంకర్

రూ.10 వేల ఆర్థిక సాయం

ప్రజాశక్తి- నక్కపల్లి: నక్కపల్లి లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు మేడేటి శంకర్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా బలిరెడ్డి సత్యవతి హాకీ క్లబ్ క్రీడాకారుల సమక్షంలో ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. హాకీ క్రీడా సామాగ్రి కొనుగోలు చేసేందుకు గాను మేడేటి శంకర్ 10వేల ఆర్థిక సహాయాన్ని హాకీ క్లబ్ ఫౌండర్ బలిరెడ్డి సూరిబాబు, కార్యదర్శి కొల్నాటి తాతాజీలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నీలి అశోక్, గంగిశెట్టి గణేష్ పాల్గొన్నారు.

మున్సిపల్ సమావేశం రసాభాస

ఇరువురి మధ్య వాగ్వాదం

ప్రజాశక్తి-నర్సీపట్నంటౌన్:మున్సిపల్ సాధారణ సమావేశం అధికార, ప్రతి పక్ష కౌన్సిలర్‌ల మధ్య అరుపులు, కేకలతో సమావేశ మందిరం దద్దరిల్లింది. మంగళవారం జరిగిన ఈ సమావేశంలో చెప్పిన అంశాలు అర్థం కాకుండా గోలతో నిండిపోయింది. కౌన్సిల్ సమావేశంలో ప్రవేశపెట్టిన వివిధ అంశాలను మున్సిపల్ కౌన్సిలర్ పద్మావతి ప్రశ్నిస్తూ ఆర్‌అండ్‌బి నిధులతో రెవెన్యూ శాఖ కార్యాలయాల గోడలు నిర్మించడం ఏమిటని నిలదీయడంతో కొంత గందరగోళం నెలకొంది. రూ.16 కోట్లను ఆర్ అండ్ బి రోడ్డు విస్తరణకు మంజూరు చేస్తే అందులో 16 లక్షలతో రెవెన్యూ కార్యాలయాల గోడలను నిర్మించడం ఏంటని ఆమె ప్రశ్నించారు. మున్సిపాలిటీ వార్డుల్లో అపరిశుభ్రం తాండవిస్తుందని కనీసం వీధిలైట్లు వేయడంలోనూ మున్సిపాలిటీ విఫలమైందని ఆమె దుయ్యబట్టారు. మున్సిపాలిటీలో తప్పుడు లెక్కలు చూపిస్తూ నిధులు దోచేస్తున్నారని విమర్శించారు. ఈ నేపథ్యంలో టిడిపి కౌన్సిలర్ మధు, వైస్ చైర్మన్లు కోనేటి రామకృష్ణ, అప్పలనాయుడుల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. అనంతరం టిడిపి సభ్యులు వాకౌట్ చేశారు. జనసేన పార్టీ కౌన్సిలర్ అద్దేపల్లి సౌజన్య వార్డు సమస్యలపై ప్రశ్నించిన తనపై మున్సిపల్ చైర్ పర్సన్ తనను పిచ్చిది అంటూ అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆమె ఆరోపించింది. కౌన్సిలర్ సౌజన్యకు టిడిపి కౌన్సిలర్లు మద్దతు పలికారు.

పరీక్షలు చేస్తున్న పశు వైద్య సిబ్బంది

పశువులకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-చీడికాడ:మండలంలోని వరహాపురం గ్రామంలో పశు వైద్యాధికారిణీ జి.గాయత్రి దేవి ఆధ్వర్యంలో రైతులకు పశు విజ్ఞాన బడి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మాడుగుల ఏరియా పశు వైద్య సహాయ సంచాలకులు చిట్టి నాయుడు సందర్శించారు. గాయత్రి దేవి మాట్లాడుతూ, గ్రామంలో 130 పశువులకు గాను వైద్య సేవలు అందించారు. పాడి పశువులు తీవ్ర అనారోగ్యానికి గురైనపుడు టోల్ ఫ్రీ నెంబర్ 1962 కి ఫోన్ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గొల్లవెల్లి చిన్నమ్ములు రాజబాబు, వైద్యులు గణేష్, రాఘవమ్మ, శైలేంద్ర, పశు వైద్య సహాయకులు శేషు, రాజేష్, అప్పలనాయుడు, దేముడు నాయుడు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సౌత్ జోన్ త్రైక్వాండో పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి -పాయకరావుపేట:ఈనెల 21న ఆంధ్ర యూనివర్సిటీలో జరిగిన త్రైక్వాండో అండర్ 62 వెయిట్ కేటగిరిలో జరిగిన పోటీల్లో శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల అనుబంధ సంస్థ స్పేసెస్ డిగ్రీ కళాశాల విద్యార్థిని తుంపాల శ్వేత అత్యుత్తమ ప్రతిభ కనబరిచి సౌత్ జోన్ పోటీలకు ఎంపికైంది. ఈ విద్యార్థిని నవంబర్ 5 నుండి 9 వరకు రాజస్థాన్ రాష్ట్రంలో జుంజునోలో జేజేటి యూనివర్సిటీ లో జరిగే సౌత్ జోన్ పోటీల్లో పాల్గొంటుందని కళాశాల ప్రిన్సిపల్ కె. వీర్రాజు తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యా సంస్థల అధినేత సిహెచ్.వి.కే. నరసింహారావు, సంయుక్త కార్యదర్శి విజయప్రకాష్, ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.

పరిశీలిస్తున్న ఎంఈఓ

పాఠశాలలో మెనూ పరిశీలన

ప్రజాశక్తి -నక్కపల్లి:మండలంలో పెదబోదుగల్లం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జగనన్న గోరుముద్దను మంగళవారం ఎంఈఓ కె.నరేష్ పరిశీలించారు. మెనూ ప్రకారం వండిన పులిహోర, దొండకాయ పచ్చడి, ఉడికించిన కోడిగుడ్లు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతిరోజు మెనూ ప్రకారంగా విద్యార్థులకు శుచికరమైన ఆహారాన్ని అందించాలని నిర్వాహకులకు సూచించారు.వండిన భోజనాన్ని ఉపాధ్యాయులు రుచి చూసి విద్యార్థులకు వడ్డించాలన్నారు. స్టాక్ పాయింట్లు పరిశీలించారు. పాఠశాల పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉండే విధంగా చూడాలన్నారు .

ఎంఇఒకు వినతి

ప్రజాశక్తి-గొలుగొండ:గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో గొలుగొండ మండలం మేజర్ పంచాయతీ ఏఎల్‌పురంలో ఏర్పాటు చేసిన కంటైనర్ ఎడ్యుకేషన్‌ను అందుబాటులో తీసుకు రావాలని అల్లూరి సీతారామరాజు జాతీయ యువజన సంఘం కార్యవర్గ సభ్యులు పంచాద రమణ మంగళవారం ఎంఈఓ అచ్యుతరావును కోరారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ,

రాష్ట్రంలో చిత్తూరు జిల్లాలో ఒకటి, రెండోవది ఏఎల్‌పురంలో ఈ కంటైనర్ ఎడ్యుకేషన్‌కు అప్పటి పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా ఉన్న చింతకాయల అయ్యన్నపాత్రుడు ఏర్పాటు చేశారన్నారు. అనంతరం ఆ కంటైనర్‌కు వచ్చే కరెంట్ బిల్లు కట్టక పోవడంతో అది మూలక చేరిందన్నారు.కంటైనర్ విద్యను అందుబాటులోకి తీసుకురావాలని ఆయన ఎంఈఓను కోరారు.

ఇఒపిఆర్‌డిగా రమణి

ప్రజాశక్తి-గొలుగొండ:మండల ఈఒపిఆర్‌డిగా జి.రమణి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఆమె గతంలో పెందుర్తి గ్రేడ్ వన్ సెక్రటరీగా విధులు నిర్వహిస్తూ పదోన్నతిపై ఇక్కడకు వచ్చారు. ఈ [illegible] మండలంలోని పంచాయతీ కార్యదర్శులు నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఈఓపిఆర్‌డి రమణిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

జగనన్నఆరోగ్య సురక్ష వైద్యశిబిరాలు

సురక్ష కార్డును అందజేస్తున్న అధికారులు

పరీక్షలు చేస్తున్న వైద్యులు

ప్రజాశక్తి- కోటవురట్ల:పికొత్తపల్లి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. వివిధ ఆరోగ్య, కంటి పరీక్షలు నిర్వహించారు. మండల వ్యాప్తంగా జరిగిన సురక్ష కార్యక్రమాలను ఎంపీడీవో కాశీ విశ్వనాథరావు, తహసీల్దారు జానకమ్మ రెండు బృందాలుగా ఏర్పడి ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు మండల స్థాయి గ్రామ స్థాయి సచివాలయ వైద్య సిబ్బంది పాల్గొన్నారు,

కొత్తకోట:మండలంలోని జెడ్.కొత్తపట్నం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. కొత్తకోట పిహెచ్సి ఆధ్వర్యంలో సుమారు 532 మంది రోగులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు కె.యం. సురేఖ, శ్రీనివాస్,. సువర్ణ, బిందు, ఆరోగ్య విస్తరణ అధికారి పాతాళ రామారావు. సర్పంచ్ వి.లక్ష్మి సురేష్. మండలం కోఆప్షన్ సభ్యులు గాలి రమణబాబు, ఎంపిటిసి సభ్యురాలు చిన్నమ్ములు పాల్గొన్నారు..

రోగుల హాజరు తక్కువపై ఎమ్మెల్యే ఆగ్రహం

సింహాచలం: ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్యసురక్ష వైద్యశిబిరానికి రోగులు తక్కువగా రావడంపై ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు మండిపడ్డారు. మంగళవారం అడవివరంలో నిర్వహించిన శిబిరానికి రోగుల హాజరు తక్కువగా ఉండడంపై ఆర్పీలు, వాలంటీర్లపై సరైన ప్రచారం, అవగాహన కల్పించలేదేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వైద్యులను సత్కరించారు. ఐసిడిఎస్ పౌష్టికాహార స్టాల్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో వైసిపి నేతలు కొలుసు ఈశ్వరరావు, ఎర్రవరం బాబు, లంక సత్తిబాబు, క్రి అప్పలస్వామి, క్రి సత్తిబాబు, దాసరి కనకరాజు శ్రీనివాసరావు పాల్గొన్నారు

సీతమ్మధార : 47వ వార్డు కప్పరాడ యుపిహెచ్‌సిల్లో ఆరోగ్య సురక్ష వైద్యశిబిరంలో ఉత్తర నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త, రాష్ట్ర నెడ్‌క్యాప్ చైర్మన్ కె.కె రాజు పాల్గొన్నారు. వైద్యసేవల తీరును పర్యవేక్షించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, స్టాండింగ్‌కమిటీ సభ్యులు కంటిపాము కామేశ్వరి, జెసిఎస్ మండల కన్వీనర్లు వసంతల అప్పారావు, అమర్ రెడ్డి, గురువాజి, సుకుమార్, కనకరాజు, కృప, సురేష్, అనిల్, జయకుమార్ పాల్గొన్నారు.

తగరపువలస : జీవిఎంసి ఒకటో జోన్, బాలాజీనగర్ వార్డు సచివాలయం వద్ద ఆరోగ్య సురక్ష శిబిరంలో 415 మందికి వైద్య పరీక్షలు చేశారు,11 మంది విద్యార్థులు, ఐదుగురు గర్భిణులకు ఆరోగ్యతనిఖీలు చేశారు. 92 మందికి నేత్ర వైద్య పరీక్షలు చేశారు. కంటి వెలుగు పథకం కింద 77 మందికి కళ్లజోళ్లపంపిణీ చేశారు జెడ్‌సి బి రాము, మాజీ కౌన్సిలర్ జగుపిళ్ళ ప్రసాద్ పాల్గొన్నారు

గ్రంథాలయ స్థలంలో భవనం నిర్మించాలి

నిరసన కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్.శర్మ

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : మహారాణిపేటలో ఉన్న విశాఖ జిల్లా గ్రంథాలయ సంస్థ స్థలంలో అధునాతన గ్రంథాలయ భవన నిర్మాణం వెంటనే చేపట్టాలని పలువురు నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు పౌర గ్రంథాలయాల సేవా సమితి ఆధ్వర్యాన మంగళవారం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ కార్యక్రమానికి విశ్రాంత ఐఎఎస్ అధికారి ఇఎఎస్.శర్మ, మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్.శర్మ, పౌర గ్రంథాలయాల సేవా సమితి అధ్యక్షులు బిఎల్.నారాయణ మాట్లాడుతూ, 1968లోజిల్లా గ్రంథాలయ సంస్థకు మహారాణిపేటలో ఎకరం విస్తీర్ణం గల స్థలాన్ని ప్రభుత్వం కేటాయించిందన్నారు. ఆ స్థలంలో జిల్లా గ్రంథాలయం 2010 వరకు నడిచిందని తెలిపారు. 2010లో ఆ భవనాన్ని కూచివేశారని, రూ.100 కోట్ల విలువైన ఆ స్థలాన్ని పలుకుబడి కలిగిన ఒక ప్రముఖుడికి డెవలప్‌మెంట్ అగ్రిమెంట్ పేరుతో కట్టబెట్టారని తెలిపారు. ప్రజా సంఘాలు వ్యతిరేకించి పోరాడటం ద్వారా ఆ ఒప్పందాన్ని 2014లో రద్దు చేశారని చెప్పారు. కానీ నేటికీ ఆ స్థలంలో మళ్లీ గ్రంథాలయ భవన నిర్మాణం చేయలేదన్నారు. ఆ స్థలాన్ని సిఆర్‌పిఎఫ్ బెటాలియన్ ఆక్రమించిందని, వారిని ఖాళీ చేయించి, అధునాతన గ్రంథాలయ భవనాన్ని నిర్మించాలని డిమాండ్ చేశారు. జిల్లా గ్రంథాలయ సంస్థ వద్ద రూ.200 కోట్లకు పైగా నిధులు ఉన్నాయని, అయినప్పటికీ గ్రంథాలయ భవనం నిర్మాణం చేపట్టకపోవడం శోచనీయమన్నారు. కేంద్ర ప్రభుత్వానికి భయపడి, రాష్ట్ర ప్రభుత్వం సిఆర్‌పిఎఫ్‌ను అక్కడి నుంచి తొలగించలేకపోతుందని పేర్కొన్నారు. ఈ అంశంపై ఫౌర గ్రంథాలయాల సేవాసమితి హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం వేసిన విషయాన్ని గుర్తుచేశారు. అప్పట్లో రాష్ట్ర ప్రభుత్వం, ఆ స్థలం తమ ఆధీనంలో ఉందని, సిఆర్‌పిఎఫ్ బెటాలియన్ అందులో లేదని, గ్రంథాలయ భవనానికి అవసరమైన నిధులు ఉన్నాయని, భవనాన్ని నిర్మిస్తామని కోర్టుకు సమర్పించిన అఫిడవిట్‌లో పేర్కొందని వివరించారు. అఫిడవిట్‌లో పేర్కొన్న మేరకు, నేటి వరకు ప్రభుత్వం జిల్లా గ్రంథాలయ భవనాన్ని నిర్మించలేదన్నారు. ఇదే అంశంపై సమాచార హక్కు ప్రకారం, సమాచారం కోరగా, గ్రంథాల సంస్థ స్థలంలో అధునాతన గ్రంథాలయ భవనాన్ని త్వరలో నిర్మిస్తామని, ఇందుకు రూ.2 కోట్లు ఖర్చు చేయనున్నట్లు కూడా ప్రభుత్వం సమాచారం ఇచ్చిందన్నారు. ఇంత జరిగినా, నేటికీ ఆ స్థలాన్ని స్వాధీనం చేసుకోవడం కానీ, అందులో నూతన గ్రంథాలయ భవనాన్ని నిర్మించడం కానీ చేయలేదని తెలిపారు. ఇప్పటికైనా స్థలాన్ని స్వాధీనం చేసుకొని అన్ని సౌకర్యాలతో ఆధునిక భవనాన్ని నిర్మించాలని, లేకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఫ్లోర్‌లీడర్ డాక్టర్ బి.గంగారావు, మాజీ కార్పొరేటర్ బొట్టా ఈశ్వరమ్మ, ఐద్వా జిల్లా అధ్యక్షులు బి.పద్మ, పౌర గ్రంథాలయ సేవా సమితి కార్యదర్శి కె.త్రిమూర్తులు, నరవ ప్రకాశరావు, వి.కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

బలవంతంగా తరలింపు సరికాదు

ప్రజాశక్తి -మాడుగుల: మాడుగుల నియోజకవర్గం కేంద్రంలో ఈనెల 2న జరిగే వైసిపి బస్సు యాత్ర కోసం ప్రజలను తరలించేందుకు మంత్రి బూడి ముత్యాల నాయడు, వైకాపా నేతలు బెదిరింపులకు పాల్పడటం సబబు కాదని మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు పైలా ప్రసాదరావు విమర్శించారు. మంగళవారం పత్రికా ప్రకటనలో వైసీపీ నాయకులను దుయ్యబట్టారు. మాడుగుల కేంద్రంలో ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు చేపట్టిన కార్యక్రమాలకు కనీసం కార్యకర్తలే పూర్తిస్థాయిలో రాని పరిస్థితి వుందని చెప్పారు. ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు తన పరువు దక్కించుకోవాలని ప్రతీ గ్రామం నుంచి మహిళా సంఘాల ప్రతినిధులను పంపించాలని ఒత్తిడి తీసుకొస్తున్నట్టు తెలిసిందని అన్నారు. ప్రతి డ్వాక్రా సంఘము నుంచి ప్రతి ఒక్కరూ రావాలని, సమావేశం అయిన అనంతరం అందరి బయోమెట్రిక్ సేకరణ జరుగుతుందని ఇంటింటికి వాలంటీర్లను పంపించి భయ భ్రాంతులకు గురిచేయడంపై మహిళలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారన్నారు.

ఆసియా స్కేటింగ్‌లో చైత్ర దీపికకు స్వర్ణం

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్: నర్సీపట్నంకు చెందిన పెదిరెడ్ల చైత్ర దీపిక బీజింగ్‌లో జరిగిన 19వ ఆసియా రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలలో పసిడి పతకం సాధించింది. ఈనెల 18 నుండి 28 వరకు చైనాలో జరిగిన ఆసియా రోలర్ స్కేటింగ్ పోటీలలో పెయిర్ స్కేటింగ్ విభాగంలో భారత్ తరపున ప్రాతినిధ్యం వహించింది. ఈ పోటీలలో కె.కైవల్యతో కలిసి బంగారు పతకాన్ని సాధించింది. దేశానికి ప్రాతినిధ్యం వహించడమే కాకుండా, బంగారు పతకం సాధించిన చైత్ర దీపిక, కైవల్యలకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. చైత్ర దీపిక తల్లిదండ్రులు పెదిరెడ్ల సతీష్, లలిత వృత్తి రీత్యా విజయవాడలో నివసిస్తున్నారు. స్కేటింగ్ ఇండియన్ టీం కోచ్ పంచాడ సత్యనారాయణ కూడా నర్సీపట్నంకు చెందిన వారే. 2021లో చండీగఢ్, మొహాలీలో జరిగిన జాతీయస్థాయి స్కేటింగ్ పోటీలలో సోలో డాన్స్ విభాగంలో ఆంధ్రప్రదేశ్ తరపున పాల్గొనడమే కాకుండా పలు పథకాలు సాధించింది. బంగారు పతకం సాధించడంతో చైత్ర దీపికకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

సహచర క్రీడాకారుడితో చైత్ర దీపిక

మాట్లాడుతున్న తహశీల్దార్ అంబేద్కర్

పౌర హక్కులపై అవగాహన

ప్రజాశక్తి -నక్కపల్లి: రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ప్రజాప్రతినిధులు, అధికారులు అన్నారు. నక్కపల్లి లో ఎస్సీ కాలనీలో మంగళవారం పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. పౌర హక్కుల పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జయ రత్నకుమారి, ఎంపీపీ రత్నం, తహసీల్దార్ అంబేద్కర్, ఎంపీడీవో శ్రీనివాసరావు ,ఈఓపిఆర్‌డి సత్యనారాయణ, వైస్ ఎంపీపీ నానాజీ, ఉప సర్పంచ్ రాజు పాల్గొన్నారు .

రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు

ఎమ్మెల్యే ఉమాశంకర్‌గణేష్

ప్రజాశక్తి-గొలుగొండ: నియోజకవర్గంలో రోడ్ల నిర్మాణానికి రూ.10.4 కోట్ల నిధులు మంజూర య్యాయని ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ తెలిపారు. మంగళవారం గొలుగొండ మండల ంలోని వైసిపి ముఖ్య నాయకులు, బూత్ కమిటీ కన్వీనర్లతో సమావేశమయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, గొలుగొండ మండలంలో కరక ఆర్‌అండ్‌బి రోడ్డు నుండి డొంకాడ ఒకటిన్నర కిలో మీటరు రోడ్డుకు రూ.1.35కోట్లు, పిఎన్‌బిపాలెం నుండి పెసరాడ, అప్పన్నపాలెం, కంతారం, అడ్డలోవ గ్రామాల మీదుగా పప్పుశెట్టిపాలెం గ్రామానికి ఆరున్నర కిలో మీటర్ల మేర రోడ్డు నిర్మాణానికి రూ.4కోట్ల 60లక్షల నిధులు మంజూరయ్యాయన్నారు. ఎన్.గదబపాలెం నుండి నిమ్మగెడ్డ వెళ్లే రోడ్డు బ్యాలెన్స్ రీచ్ రోడ్డుకు రూ.60లక్షలు,నాతవరం మండలం సుందరకోట నుండి అసనగిరి వెళ్లే రోడ్డుకు రూ.2.05కోట్లు, మాకవరపాలెం మండలం గిడుతూరు నుండి సుంకపూర్ వరకు రోడ్డుకు కోటి 85లక్షల నిధులు మంజూరయ్యాయన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని చీడిగుమ్మల నుండి ప్రారంభించడం జరుగుతుందన్నారు. సామాజిక సాధికార యాత్ర డిసెంబరు నెలాఖరులో నర్సీపట్నం చేరనుందన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రతీ సచివాలయానికి రూ.20లక్షల చొప్పున నిధులు మంజూరు చేయడం జరిగిందని చెప్పారు. సమావేశం అనంతరం మండలంలోని ముఖ్య నాయకులతో ప్రత్యేక సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు లెక్కల సత్యనారాయణ, జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు, ఎంపిపి గజ్జలపు మణికుమారి, మండల యూత్ అధ్యక్షులు మాకిరెడ్డి రామకృష్ణనాయుడు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే గణేష్

రెవెన్యూ సమస్యలు పరిష్కరించాలని

గిరిజన రైతుల ధర్నా

ప్రజాశక్తి-కొత్తకోట: జగనన్నకు చెబుదాం పిర్యాదుల పై రెవెన్యూ అధికారులు తక్షణమే స్పందించాలని డిమాండ్ చేస్తూ రావికమతం మండలం కొమిరి గ్రామానికి చెందిన పలువురు గిరిజన రైతులు మంగళవారం స్థానిక సచివాలయం వద్ద ఆందోళన చేశారు. ఈ మేరకు సిపిఎం జిల్లా కార్య వర్గ సభ్యులు కె.గోవిందరావు, సాగు దారులు సంఘం నాయకులు డి.దేముళ్ళు, బూరి నూక రత్నం తదితరులు మాట్లాడుతూ, మాడుగుల మండల పరిధి ఊర్ల లోవ రెవెన్యూలో మాజీ ముఖ్య మంత్రి వైఎస్ ఆర్ ఆధ్వర్యంలో రెండు విడతలలో చేపట్టిన భూ పంపిణిలో సుమారు 314 మంది లబ్ధిదారులకు సుమారు 444.76 ఎకరాలు భూ పంపిణి చేసారన్నారు. ఊర్ల లోవ రెవిన్యూ గ్రామాన్ని రికార్డులలో చేర్చేక పోవడంతో గిరిజన లబ్ధిదారులకు ప్రభుత్వం నుంచి రావాల్సిన రైతు భరోసా, పిఎం కిసాన్, ఎరువులు వంటి రాయితీలు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్ని మార్లు రెవెన్యూ అధికారులకు తమ గోడు వెళ్ళ బెట్టినా న్యాయం జరగ లేదని ఆరోపించారు. ఇదే రెవెన్యూ శాఖ ఆధికారులు గ్రానైడ్ తవ్వకాలకు ఇబ్బడి, ముబ్బడిగా అనుమతులు కల్పిస్తూ కార్పొరేట్ సేవలు చేస్తూన్నారని దుయ్య బట్టారు. ఈ సమస్య పై గత నెలలో నిర్వహించిన జగనన్న కు చెబుదాం కార్యక్రమంలో స్వయం జిల్లా కలెక్టర్‌కు వ్యక్తి గతంగా దరఖాస్తులు అందజేయగా రసీదు లు ఇచ్చారని పేర్కొన్నారు. నేటికి వాటిపై చర్యలు చేపట్టలేదని ఆందోళన వ్యక్తం చేశారు. రెవెన్యూ అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలన చేయాలని డిమాండ్ చేశారు. గిరిజన పేదలు గత 30 సంవత్సరాల నుండి జీడి మామిడి తోటలు సాగు చేసుకుని జీవనం సాగిస్తున్నామని సమగ్ర సర్వే చేసి. సబ్ డివిజన్ రికార్డు తయారు చేసి. ప్రభుత్వానికి ప్రతిపాదన పంపించాలన్నారు. వాస్తవానికి మాడుగులు రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేయకుండా ఫిర్యాదులను పరిష్కారం చేశామని అవాస్తవాలు చెబుతున్నారని, దీనిపై నర్సీపట్నం ఆర్డీవో సమగ్రమైన విచారణ చేపట్టాలని కోరారు..

ఆందోళన చేస్తున్న రైతులు